# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 3, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



16లో.. జిల్లా కలెక్టర్ డా.సత్యశారద



2లో..

# 2028లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి..

- చివరి ఓసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి..
- నిన్నటి వరకు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క..
- రాష్ట్ర ఖజానాలో బీసీలదే అగ్రభాగం..
- శ్రీకాంత చారికి చేసిన న్యాయం చెప్పండి..
- లెక్కలతో వస్తా ఎక్కడ కుర్చోవడాని కైన రెడీ..
- ఓసిల కంటే బీసీలే ధనికులు..
- దద్దరిల్లిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ
- వాటాకై హనుమకొండలో గర్జించిన బీసీలు
- పాల్గొన్న జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు



హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త):
2028 లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కానున్నారని చివరి సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానములో ఆదివారం జరిగిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభ లో ఎమ్మెల్సీ మల్లన్న మాట్లాడారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పుడు ఇంకో లెక్క సభలో జోష్ నింపారు. రాష్ట్ర ఖజానాలో బీసీ డబ్బే అగ్ర బాగం అన్నారు. శ్రీకాంత చారి కి చేసిన న్యాయం ఏమిటని ప్రశ్నించారు.వందకు పైగా గల బీసీ కులాలు తీన్మార్ మల్లన్న సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటాకై గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్, బీసీ మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజ్య సభ సభ్యులు, బీసీ ఉద్యమ నిర్మాత ఆర్ క్రిష్ణయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు...

- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ధర్నా..
- బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు నివేదికలే తెలంగాణకు శాపమన్న మంత్రి సీతక్క..
- బడ్జెట్ ను సవరించి తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన మంత్రి సీతక్క...
- నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం..
- ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ తప్ప కేంద్ర బడ్జెట్ కాదన్న మంత్రి సీతక్క..




16లో..

# బీజేపీ బడ్జెట్... స్వార్థ బడ్జెట్..

ములుగు జిల్లా, ప్రభాత వార్త :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నాలో మంత్రి సీతక్క ఆక్షేపించారు.నూతన రాష్ట్రమైన తెలంగాణపై కేంద్రం పక్షపాత వైఖరితో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని గౌరవిస్తూ ఏపీకి బడ్జెట్ లో నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం... తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం మర్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.

# యాసంగి అయిపోయే రైతు భరోసా రాదాయే...



16లో..

- రైతు భరోసా కోసం బ్యాంకుల చుట్టూ రైతులు
- ఆకాశన్నంటిన ఎరువుల ధరలు, పంట పెట్టుబడి

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : గత ఏడాది కాలంగా రైతు భరోసా కోసం రైతులు కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. గత రెండు పంటలకు ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపించిన యాసంగి పంటకు జనవరి 26న ఖచ్చితంగా వేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర మంత్రులంతా రైతులకు హామీ ఇవ్వడంతో జనవరి 26 తేదీన తమ అకౌంట్లో రైతు భరోసా డబ్బులు పడతాయని ఎదురు చూశారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ కూడా..

# 2028 లో తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి..



మొదటిపేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జమాతే ఇస్లామి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని అన్నారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బీసీలు బిక్షగాళ్లలా బతుకుతున్నారని అన్నారు. బీసీల జనాభా 60 శాతం పైగా ఉన్నా కూడా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వివక్షకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బీసీ నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పని చేస్తున్నదని, బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు.



ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బీసీ జేఏసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్ ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి,తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

## జిల్లా వ్యాప్తంగా 89 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుండి 19 వరకు మూడు స్పెల్స్లో పరీక్షలు నిర్వహించబడతాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు రోజుకు రెండు సెషన్లుగా, ఉదయం 9:00 నుంచి 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:00 నుంచి 5:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయి. స్పెల్ + ఫిబ్రవరి 3 నుండి 6 వరకు, స్పెల్ ++ ఫిబ్రవరి 7 నుండి 10 వరకు, స్పెల్ +++ ఫిబ్రవరి 11 నుండి 19 వరకు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలకు మొత్తం 17,457 మంది విద్యార్థులు హాజరవుతుండగా, వారిలో + సంవత్సరం వోకేషనల్ విద్యార్థులు 2,204 మంది, 11 సంవత్సరం వోకేషనల్ విద్యార్థులు 2,245 మంది ++ సంవత్సరం జనరల్ విద్యార్థులు 13,008 (ఎంపీసీ 13008, బైపిసి2619) మంది ఉన్నారని,జిల్లా వ్యాప్తంగా 89 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి స్పెల్లో 35 కాలేజీలలో పరీక్షలు నిర్వహించబడతాయి. ప్రాక్టికల్ పరీక్షలతో పాటు థియరీ పరీక్షలు కూడా సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించబడతాయని, అలాగే విద్యార్థులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని డీఐఈవో కె. రవిబాబు తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం హై పవర్ కమిటీ, జిల్లా పరీక్షా కమిటీ మరియు రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములను నియమించారు.హై పవర్ కమిటీ:ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ అర్జెంటు (తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్), జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వి. విజయ కుమారి, ప్రిన్సిపాల్, సభ్యులుగా ఉన్నారు.జిల్లా పరీక్షా కమిటీ:ఈ కమిటీలో ఈ కమిటీలో కన్వీనర్గా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి. రవిబాబు వ్యవహరిస్తుండగా శ్రీనివాసరావు (ప్రిన్సిపాల్, కల్లూరు, సింహాచలం (ప్రిన్సిపాల్, ఏన్కూరు), వీరభద్రరావు సూర్యప్రకాశరావు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీలు పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు, హాజరును పర్యవేక్షించేందుకు, మరియు నిబంధనలు పాటించడాన్ని నిర్ధారించేందుకు పని చేస్తాయని తెలిపారు.

# చిచ్చు రేపిన " డీ " ట్యాక్స్

**సత్తుపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత వార్త**

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపల్ పాలకవర్గం ముగిసిన సందర్భంగా స్థానిక మాధురి ఫంక్షన్ హాల్లో శుక్రవారం పాలకవర్గ సభ్యులను సన్మానించటానికి వచ్చిన కార్యక్రమంలో చేసిన డీ ట్యాక్స్ వసూలు ఆరోపణ సత్తుపల్లిలో రాజకీయం చిచ్చు రాజుకుంది. దీనికి ప్రతిగా కాంగ్రెస్ పార్టీ వారు ఆదివారం విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై ఎవరు దొంగలో పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తేల్చుకుందాం రండి అని ప్రతి సవాల్ విసరటంతో డీ ట్యాక్స్ వివాదం పెద్ద దుమారం లేపినట్లైయింది. సత్తుపల్లిలో ఏ పని కావాలన్నా ముందు డీ ట్యాక్స్ ( దయా ట్యాక్స్ ) చెల్లిస్తేనే పనులు అవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించటాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక తమ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు నీతిమంతమైన ప్రజా రంజక పాలన అందిస్తుంటే అధికారం లేకపోయేసరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ప్రతి విమర్శ చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చుట్టూ ఉన్న క్యాటరీ క్రికెట్ బెట్టింగ్లు, పేకాట, కోడిపందాలు, లాంటివి విచ్చలవిడిగా చేసి కోట్ల రూపాయలు సంపాదించారని వీరు ఆగడాలని ప్రజలు భరించలేక సాధారణ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అధికారం లేకపోయేసరికి ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే దంపతులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. అప్రమత్తమై అరెస్టులు చేసిన పోలీసులు : ఎమ్మెల్సీ ఎన్నికల కోడు అమల్లో ఉండగా ఇరు పార్టీల వారు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అంటూ ఒకరిపై ఒకరు సవాలు ఇసురుకుంటుంటే శాంతి భద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా పోలీసులు అప్రమత్తమై ఆదివారం ఉదయం కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలకు చెందిన ముఖ్యులను అరెస్టు చేశారు. నిరూపించండి రాజీనామా చేస్తాం డాక్టర్ మట్ట : ఎస్ ట్యాక్స్, ఎం ట్యాక్స్ ,హెచ్ ట్యాక్స్, మూడు ట్యాక్స్ లు వసూలు చేసింది వారు తిరిగి మాపై డీ ట్యాక్స్ వసూలు చేశారంటూ బురద చల్లుతున్నారని దీన్ని నిరూపిస్తే ఇప్పటికైనా మా పదవులు కి రాజీనామా చేయడానికి సిద్ధమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు సవాల్ విసిరారు. ప్రశాంతమైన ఈ ఏరియాలో అల్లర్లకు తావు లేదని ఎవర్నీ అరెస్టులు చేయాల్సిన అవసరం లేదని సీఐటీ కిరణతో డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు.

# కథ ఆలోచనలను అంకురార్పిస్తుంది

## అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంట చక్రపాణి



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కథ ఆలోచనలను అంకురార్పిస్తుందని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంట చక్రపాణి అన్నారు. ఖమ్మం ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కథానిలయం 28వ వార్షికోత్సవం ఈస్థటిక్స్ సంయుక్త నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వందల సంవత్సరాల మూలల్లోకి వెళ్లిన సాహిత్యాన్ని కథానిలయం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కోస్తా ప్రాంతం నుంచి మొదట కథలు వెలుపడ్డాయని తదుపరి రాయలసీమ తెలంగాణ నుంచి కథలు వచ్చాయని ఆయన వివరించారు ఎక్కడైతే అస్తిత్వ ఆవేదన అక్రందన ఉంటుందో అక్కడి నుంచి కథలు వస్తాయని ఆయన వివరించారు. సామాజిక ప్రయోజనం రచయితల పైన ఉంటుందన్నారు ప్రాంతాల అస్తిత్వం పై కథలొస్తాయని వాటిని సామాజిక లోతుల నుంచి చూడాలన్నారు. ప్రపంచం లోని తెలుగువారు ఎక్కడ ఉంటే అక్కడికి కథా నిలయం చేరుతుందని చెప్పారు .డిజిటల్ గా మార్చి అందుబాటులో ఉంచడాన్ని ఆయన అభినందించారు .తెలుగు ప్రజల చరిత్ర వర్తమానంలో కథానిలయం వంతెనగా ఉపయోగపడాలన్నారు. కథ పరిణామం అర్థం చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు తమ వెబ్ లింకును తమ కళాశాలకు అందించాలని కోరారు. ప్రముఖ కవి విద్యావేత్త రవి మారుతి మాట్లాడుతూ సాహిత్య వాతావరణం బహుమక రూపంలో ఖమ్మంలో సంతరించిందని వివరించారు. పాతతరం హిరాలాల్ మోరియా లాంటి రచయితలు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు భిన్న కథలు విభిన్న రీతులు అనే అంశంపై కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం వివరించారు అనంతరం నిమ్మగడ్డ శేషగిరిరావు దాసరి అమరేంద్ర రచించిన పుస్తకాన్ని సంగిశెట్టి శ్రీనివాస్ ఆవిష్కరించారు. వంశీకృష్ణ రచించిన గోధుమ రంగు ఊహ కథల పుస్తకాన్ని గంట చక్రపాణి ఆవిష్కరించారు తోట సుభాషిని పుస్తకం సమీక్షించారు. తెలుగు కథలు తదితర అంశాలపై రచయితలు ప్రసేన్ సంగిశెట్టి శ్రీనివాస్ దేవికి తిరునగరి కాశీపట్నం సుబ్బారావు వివి మూర్తి అశోక్ కుమార్ తదితరులు చర్చలు జరిపారు. ఈ సభకు దాసరి అమరేంద్ర అధ్యక్షత వహించగా దాసరి రామచంద్రరావు పాల్గొన్నారు.

# 60 డివిజన్ల జవాన్లకి సానిటరీ సూపర్వైజర్లకి ట్రేడ్ లైసెన్స్ పుస్తకాలు పంపిణి

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ట్రేడ్ లైసెన్స్ వ సూలు చే యడం కోసం పుస్తకాలు, ఎ వరైతే ట్రేడ్ లైసెన్స్ కట్టని వారికోసం నోటీస్ జారీ చేయడానికి నోటీస్ పుస్తకాలు 60 డివిజన్లోని జవాన్లకు అసిస్టెంట్ కమిషనర్ గారు ఈరోజు ఉదయం అందజేయడం జరిగినది. ఎవరైతే షాపులు వారు ట్రే లైసెన్స్ తీసుకొని రెన్యువల్ చేయకుండా ఉంటారో వారు తక్షణమే రెన్యువల్ చేసుకోవాలని ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా రెన్యువల్ చేసుకోకుండా ఉన్న షాపుల వారికి రెండు రెట్ల జరిమిన విధించడం జరుగుతుందని తెలిపారు.



## గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

**జిఎంపిఎస్ 2025 డైరీ ఆవిష్కరణ.**

*తొర్రూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త,*



రాజకీయ ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య,పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న,గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు అన్నారు.ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జిఎంపిఎస్ కార్యాలయంలో 2025 జిఎంపిఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలని అన్నారు.గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి ఐక్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యనక్రమంలో వల్లపు అశోక్,జిఎంపిఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు,భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

*తొర్రూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త,*



ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్‌ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని,ప్రజల్లో ఉండే కాంప్రగస్ నాయకులకు రాబోయే రోజుల్లో మంచి స్థానం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎఎంసి డైరెక్టర్ అచ్చిరెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య,జీనుగా సురేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్,దొంగరి శంకర్,గంజి ప్రసాద్ రెడ్డి,వెంకన్న యాదవ్,భాస్కర్ రెడ్డి,వెన్నెం సోమిరెడ్డి,కిషన్ యాదవ్,వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్,రామ్మోహన్ రెడ్డి,ముద్దసాని సురేష్,వినోద్ కుమార్,గిరిధర్,కుమార్ యాదవ్,వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి,అనిత,సహదేవ్,బుచ్చి రాములు,రమేష్ నాయక్,మేఘ్య నాయక్,వెంకన్న,మహంకాళి సురేందర్, వెంకన్న ,యాకయ్య,వెంకట సాయిలు,సతీష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

*నర్సింహులపేట,ప్రభాతవార్త*

ఆ సంఘ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దంతాలపల్లి ఎస్డిఎల్సి కార్యదర్శి చిర్ర యాకయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా.. ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని,ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఫిబ్రవరి 20న రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాకన్న,లక్ష్మి, సుగుణమ్మ,సాయి,రమేష్,మల్లమ్మ,అమ్మి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలి

**మండల విద్యాధికారి రామ్మోహన్ రావు**

*ప్రభాతవార్త,నర్సింహులపేట,...:*



ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించాలని నర్సింహులపేట మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో బడి బయట పిల్లల గుర్తింపు సర్వేను స్థానిక సీఆర్పీలతో కలిసి నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల ప్రకారం జనవరి 11 నుండి 31 వరకు సిఆర్పిలచే బడి బయట పిల్లల గుర్తింపు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ సర్వేలో గుర్తించిన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.దూర విద్య ద్వారా పదవ తరగతిలో అడ్మిన్ అయ్యే విధంగా తల్లిదండ్రులకు చెప్పి విద్య యొక్క ఆవశ్యకతను వివరించి విద్యార్థి చదువుని కొనసాగించాలని కోరారు.6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో విద్యాభ్యాసం పూర్తి చేయాలని 14 సంవత్సరాల లోపు విద్యాభ్యాసం మధ్యలో ఆపినట్లైతే వారిని దూర విద్య ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్లో లో అడ్మిన్ అయ్యేవిధంగా జరుగుతుందన్నారు. సిఆర్పిలు శేషు కుమార్, వీరన్న, రవి,నాగేశ్వరరావు, నరహరి,ఏకాంబరం తదితరులు ఉన్నారు.

## కార్పోరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరే బడ్జెట్

*గార్ల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:*




పార్లమెంటులో కేంద్ర ఆర్థికశ్ఖాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ పూర్తిగా కార్పోరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూరే విధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ విమర్శించారు. పార్టి రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అసంతృప్తిని వ్యక్తం చేస్తు ఆదివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. పేదలకడుపు కొట్టి పెద్దలకు దోచిపెట్టే విధంగా ఉందని పేద,మద్యతరగతికి ఏమాత్రం ప్రయోజనంగా లేదన్నారు. రాష్ట్రంలో 8మంది ఎంపిలు, ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి రావాల్సిన వాటా కెటాయింపు చేయడంలో పూర్తిగా విఫలమైనారని మండి పడ్డారు. రాష్ట్రవిభజన చట్టంలో పెర్కోన్న బయ్యారం ఉక్కు కర్మాగారం, సాగునీటి ప్రాజెక్టుల జాతీయహోదా, ఐటిఆర్ పునరుద్దరణ తదితర అంశాలపై బడ్జెట్‌లో కెటాయింపు జీరోఅని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనంచేకూరే విధంగా బడ్జెట్ కెటాయింపులు పున:రుద్దించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, షేక్ మౌలానా, గుండేటి వీరభద్రం, వి.వీరభద్రం, నాగేశ్వరావు, ప్రవీణ్, రాంబాబు, కోటయ్య, బాషా, సాయి, రాజేష్, వెంకన్న, ఎల్లయ్య, రాము, నవీన్, శ్యామ్, తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి మరోసారి తీరని అన్యాయం

*గార్ల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:*



కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక కెటాయింపు ఇవ్వక తెలంగాణ రాష్ట్రంకు మరోసారి అన్యాయం చేశారని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపిస్తు మండిపట్టారు. రాష్ట్రానికి ఐఐఎం, ఐఐటి, సైనిక్ పాఠశాలలు, కేంద్రవిద్యాసంస్థలు కెటాయింపులో నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపిలు ఉండి రాష్ట్రానికి బడ్జెట్‌లో ప్రత్యేక కెటాయింపులలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించారు. అంకెలతో ఆదాయపన్ను మద్యతరగతికి మినహాయింపులో పెద్ద ఊరటని బిజెపి చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. తెలంగాణ విభజన హామీలను కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ప్రాజెక్టులు స్థాపన నిరుద్యోగులకు ఉపాధి ఊరట ఉండేదని అలాంటిది యువతకు దూరం చేసిందని, కాజీపేట కోచ్‌ఫ్యాక్టరి ముందడుగు వేయడంలో అవసరమైన నిధులను కెటాయించలేదని, మణుగూరు నుండి రామగుండం రైల్వేలైన్ గూర్చి పట్టింపులేదని, ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఓట్ల, సీట్ల కోసమే కరివేపాకులా వినియోగించుకొని దూరం చేస్తుందని ఆవేథన వ్యకతం చేస్తుమండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.




## మత్తు పదార్థాలు,రోడ్డు ప్రమాదాలపై అవగాహణ

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 2*



మండలంలోని చిన్ననాగారం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో స్థానిక ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్, గుట్కా,గంజాయి తదితర వాటిపై ఆదివారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైకు నడిపేవారు కచ్చితంగా హెల్మెట్ కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని విజ్ఞప్తి చేశారు ఈ మధ్య కాలంలో మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి మన అకౌంట్లో ఉన్న డబ్బులను తస్కరిస్తున్నారని ఈ మధ్యనే మేచరాజు పల్లిలో 2.50 లక్షలు సైబర్ క్రైమ్ చేశారని ఎవరు ఫోన్ చేసినా ఓటీపీలు చెప్పవద్దని ఎలాంటి లావాదేవీలైన బ్యాంకు వద్దకు వెళ్లి సరి చేసుకోవాలని అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారిపై నిఘా ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భార్య పాలేరు పై దాడి

**చేయి చేసుకోవడంతో పురుగుమందు సేవించిన పాలేరు**

*చిన్నగూడురు ప్రభాతవార్త*



మండలంలో ఓ మాజీ ఎమ్మెల్యే భార్య పాలేరు పై చేయి చేసుకోగా గడ్డి మందు సేవించిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది వివరాలలోకి వెళితే బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా పాలేరు పనిచేస్తున్న మంచ్యా తండాకు చెందిన ధర్మసోత్ యాకూబ్ రెండు రోజులుగా అనారోగ్యంతో పనికి వెళ్లడం లేదు అని దీంతో మాజీ ఎమ్మెల్యే భార్య మా ఇంటికి వచ్చి కోపంతో నా మీద చేయి చేసుకుంది దీనితో మనస్తాపం చెంది పురుగుల మందు సేవించానీ అని తెలియజేశాడు దీంతో మనస్థాపం చెంది యాకూబ్ పురుగుల మందు తాగడంతో ఇంటిదగ్గర ఎవరూ లేకపోవడంతో తండావాసులు అతనిని మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది ప్రస్తుతం యాకూబ్ చికిత్స పొందుతున్నాడు.

## రుణమాఫీ పై మేనేజర్ కు వినతి

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 2*



మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులోనే ఎక్కువ మంది రుణమాఫీ కానీ రైతులు ఉన్నారని ఐ ఓ బి బ్యాంకు చీఫ్ మేనేజర్ సంతోష్,సీనియర్ మేనేజర్ వేణుగోపాల్,మేనేజర్ రమేష్ కు బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆదివారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐఓబి బ్యాంకు టెక్నికల్ సమస్యనా లేక ప్రభుత్వ నిర్లక్షయమా తెలియకుండా ఉందని రుణమాఫీకి అర్హత ఉండి రుణమాఫీ కాక తీవ్ర మనస్థాపానికి అన్నదాతలు గురవుతూ చాలా ఆవేదన చెందుతున్నారని ఈ పరిస్థితిని రైతుల ఆవేదనను అర్థం చేసుకొని త్వరితగతిన రైతులకు రుణమాఫీ చేసే విధంగా రైతులకు సహకరించగలరని ఇనుగుర్తి రైతులందరికి ఋణమాఫీ అయ్యేంతవరకూ రైతుల పక్షా నపార్టీ అండగా ఉంటూ రుణమాఫీ అయ్యేవరకూ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పీఎసియస్ ఛైర్మెన్ దీకొండ వెంకన్న,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమళ్ళ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న,మాజి సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి,జాటోత్ హరిచంద్,మాజీ ఎంపీటీసీ లు పింగిలి శ్రీను,మాలోత్ మంగ్యానాయక్,గుండ్రపెల్లి దేవేందర్,కురెల్లి నాగరాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు




## మృత కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారేపెల్లిలోగ ల సర్దార్ పాన్ షాప్ వారి సోదరుడు సబ్దర్ శనివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. కాగా కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సబ్దర్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. క్లిష్ట సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సర్దార్ తో అన్నారు.అలాగే శ్రీపాదకాలనీలో నివాసం ఉంటున్న పురోహితుడు కృష్ణమోహన్ తండ్రి సత్యనారాయణ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకొని కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య వారి ఇంటికి వెళ్లి కృష్ణ మోహన్ తండ్రి పార్థీవ దేహంకి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. పరామర్శలో గద్దె సమ్మిరెడ్డి, మహమ్మద్ అజీద్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మహమ్మద్ సలీమ్, పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన పోలీసులకు ఎస్పీ అభినందన

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీస్ క్రీడల్లో రాణించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసులకు ఎస్పి శ్రీ కిరణ్ ఖరే శిశి అభినందనకరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో భూపాలపల్లి జిల్లా పోలీసులు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఆర్ పోలీసు కానిస్టేబుళ్లు శశిధర్, రమీజ్ హుస్సేన్ బాస్కెట్ బాల్ ఈవెంట్లో కాన్స్య పథకం పతకాన్ని గెలుచుకోగా, ఆదివారం ఎస్పి కిరణ్ ఖరే విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన పుట్ట మధు

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లికి చెందిన బెల్లంకొండ సరోజన రామన్న పుత్రుడు విష్ణు కృష్ణవేణి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింపజేశారు. నూతన వదూవరులకు ఈసందర్బంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

### గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

మహాముత్తారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా, గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని, ఈ బడ్జెట్ ఆదివాసీల అభివృద్ధిని మరిచిన బడ్జెట్ అని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్ )సంఘం ఆదివారం ప్రకటనలో ఆరోపించింది. పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్ ) జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50, 65, 345 కోట్ల బడ్జెట్ లో, దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపు కుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ది చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబాజన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఏడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు.రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత



గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్ లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం అన్యాయం అని మండి పడ్డారు. గిరిజనుల్లో పేదరికం, అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

మహాదేవపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ ఆవరణలో గ్రామంలో లక్ష డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శన ఈనెల 7వ తేదీన జరగబోతున్న మహా ప్రదర్శన పోస్టర్ ను ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహాదేవపూర్ లో ఆవిష్కరించారు. ఎస్సీల వర్గీకరణ ధ్యేయంగా జరుగుతున్న మహా ప్రదర్శనలు విజయవంతం చేసుకుని వర్గీకరణ అయ్యేవరకు నిరంతరం పోరాడితేనే ఉంటామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7వ తేదీ లోపే వర్గీకరణ అమలు చేయాలని ఆ ప్రదర్శనలు ఆనంద ఉత్సవంతో మహా ప్రదర్శన విజయవంతం చేసుకునే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, లేని పక్షంలో లక్షలాది డబ్బులు చావు డప్పు లై మొగుతాయని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు జిల్లాల నాగరాజు, మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, తూటిచెర్ల దుర్గయ్య, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

### ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి

మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 202425 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 100 ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా పదవ తరగతిలో నిర్ణీత సమయానికి సిలబస్ పూర్తి చేయడం జరిగిందని ప్రస్తుతం రివ్యూ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సాధించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ముగిసిన దేశీ తరగతులు

### ఘనంగా వీడ్కోలు సమావేశం

మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల ఎరువుల డీలర్ల శిక్షణ కార్యక్రమమైన దేశీ తరగతులు ఆదివారంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తరగతుల నిర్వాహకులు నారాయణ, ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని మల్హార్ రావు,కాటారం, మహాదేవ్ పూర్ మరియు మహా ముత్తారం మండలాల 40 మంది ఎరువుల డీలర్లతో ఏర్పాటు చేసిన దేశీ తరగతులు 48 వారాలపాటు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా శిక్షణలో పాల్గొన్న డీలర్లకు వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల గురించి క్షేత్రస్థాయి తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తద్వారా ఎరువుల డీలర్లు వివిధ రకాల పంటల సాగులో అనుసరించవలసిన సాగు పద్ధతులను నేర్చుకోవడం జరిగిందని ఇట్టి అనుభవం ఎరువుల మరియు పురుగుమందుల విక్రయ సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. శిక్షణ పొందిన డీలర్లకు పరీక్ష అనంతరం ఉత్తీర్ణులైన డీలర్లకు డిప్లమా సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు డీలర్లు పాల్గొన్నారు.



# బార్ లను తలపిస్తున్న పర్మిట్ రూంలు

### బ్రాందీ షాపుల్లో విచ్చలవిడిగా సిట్టింగులు..

### పక్కనే నివాస గృహాలున్నా యథేచ్ఛగా నిర్వహణ..

### పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు..

(పరకాల ప్రభాతవార్త )

పట్టణంలోని మద్యం షాపుల్లో ఏర్పాటు చేసి పర్మిట్ రూంలు బార్లను తలపిస్తున్నాయి. నిబంధనలు గాలికి వదిలేసి పెద్ద, పెద్ద రేకుల షెడ్లు వేసి బెంచీలు, బల్లాలు వేసి యథేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నాయి. ఆయా వైన్స్ షాపుల వెనుకాల, పక్కన నివాస గృహాలు ఉన్న పర్మిట్ రూములు నడిపిస్తున్నారు. నిర్ణిత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూములను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి బెంచీలు గాని బల్లాలు గాని వేయకుండా నిర్వహించాలి. కేవలం గ్లాసులు, మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కాలు వేయాలి. అయితే పరకాల పట్టణంలోని మద్యం దుకాణాల దగ్గర పెద్ద షాపులు ఏర్పాటు చేసి తినుబండారాలు, వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, గ్లాసులు ఏర్పాటు చేసి సిట్టింగులను నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు నెల, నెల మామూళ్లు ముట్టజేబుతూ బార్లను తలపించేలా పర్మిట్ రూములు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి..సకల సౌకర్యాలు.. మందుబాబులు ఎక్కడపడితే అక్కడ రోడ్లపై మద్యం సేవించడం స్థానిక ప్రజలకు, మహిళలకు ఇబ్బందులు కలుగకూడదని ప్రభుత్వం మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూములకు లైసెన్స్ లను జారీ చేస్తుంది. ఇదే అదనుగా మద్యం వ్యాపారులు పర్మిట్ రూముల పేరుతో మద్యం షాపుల పక్కనే సిట్టింగులను నడుపుతున్నారు. పర్మిట్ రూముల్లో పదుల సంఖ్యలో టేబుళ్లు, కుర్చీలు సిట్టింగుకు సరిపడ ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూముల్లో ప్రత్యేకంగా కౌంటర్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. పట్టణంలోని అన్ని మద్యం దుకాణాల్లో నిబంధనలను అతిక్రమించి సిట్టింగులను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పర్మిట్ గదుల్లో లూజ్ గా మద్యం విక్రయిస్తున్న సమయంలో అధిక ధరలు ఉన్న మద్యంలో చీఫ్ లిక్కర్ ను కలిపి అమ్ముతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పర్మిట్ రూముల్లో ఆహార పదార్థాలు విక్రయించవద్దనే నిబంధనలు తుంగలో తొక్కి కొందరు చికెన్, మటన్ కూడా విక్రయిస్తున్నారు. ఈ దందా అంత బహిరంగంగానే సాగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి..ఇవి నిబంధనలు.. ప్రతి వైన్స్ షాపుకు (ఎ4)కు ఆనుకొని 100 చదరపు గజాల విస్తీర్ణంలో గదికి ఎక్సైజ్ శాఖ పర్మిట్ రూముగా అనుమతి ఇస్తుంది. ఇది వైన్స్ షాపుకు ఆనుకొని ఉన్న గదిలో ఏర్పాటు చేయాలి. వైన్స్ షాపులో మద్యం కొనుగోలు చేసిన వారు రోడ్డుపై బహిరంగంగా రోడ్డు పక్కన గాని తాగకుండా గదిలోకి వెళ్లి తాగేందుకు అవకాశం కల్పించేందుకే ప్రభుత్వం పర్మిట్ రూం లైసెన్స్ లు జారీ చేసింది. ఆ పర్మిట్ రూంలో ఒక బల్లాపై సోడా, గ్లాసులు, త్రాగునీరు, పల్లీలు, బటానీల వంటి చిన్న, చిన్న స్నాక్స్ మాత్రమే అందుబాటులో ఉంచాలి. పర్మిట్ రూంలో కుర్చీలు, బెంచీలు, బల్లాలు తదితర ఏర్పాట్లు ఏవి ఉండకూడదు.



## లక్ష డప్పులు, వెయ్యి గొంతులకు కదం తొక్కండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

పరకాల ఫిబ్రవరి 2( ప్రభాత వార్త )

ఎస్సీ రిజర్వేషన్లను ఏబీ సీడీలుగా వర్గీకరించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల ని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్య క్రమానికి కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ పేర్కొ న్నారు. ఆదివారం పరకాల మండలంలోని నాగారం గ్రామంలో హైదరాబాదులో జరిగే ప్రదర్శన విజయవంతనికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఒక సామాజి క వర్గం వారే లబ్ది పొందుతూ వచ్చారన్నారు. ఈ రిజర్వేషన్లు మాల మా దిగల పంచాయతీ కాదని, 59 ఉప కులాలకు సంబంధించిందని తెలి పారు. సుప్రింకోర్టులో ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారని, దీనిని మాల సామాజిక వర్గం వారు అడ్డుకోవడం మంచిది కాదని తెలిపారు. ఆరు నూరైనా వర్గీకరణ జరిగి తీరుతుందన్నారు. డప్పుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిద్దామని వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుంచి ప్రతి ఒక్కరూ సంకకు డప్పులు వేసుకొని దండోరా మోగిస్తూ ట్యాంక్ బండ్ కు తరలిరావాలని కోరారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించి వర్గీకరణ సాధించుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పసుల రాజశేఖర్, ఉపాధ్యక్షునిగా పసుల రవి, చిలువేరు సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా రామంచ ఆదినారాయణ, కార్యదర్శిగా పోలేపాక రాజేష్,పసుల భీమరాజు, ప్రచార కార్యదర్శిగా పసుల మధుకర్, కోశాధికారిగా పసుల సాంబయ్య, గౌరవ సలహాదారులుగా పసుల సంపత్,పసుల శ్రీనివాస్,ఈర్ల అశోక్,బొమ్మకంటి శంకర్, పసుల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మామిడి రత్నాకర్, పరికి శ్రీనివాస్,రత్న కరుణాకర్,పసుల స్వామి, మామిడి స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.






## ఫిబ్రవరి 7న సాంస్కృతిక కార్యక్రమానికి భారీగా తరలి రావాలి.

### శాయంపేట మండల కేంద్రంలో డప్పులతో ర్యాలీ.

శాయంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

"లక్ష డప్పులువేల గొంతుల" భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెస్పి జాతీయ నేత మంద కుమార్ అన్నారు. మండలంలోని అంబేద్కర్ కూడలిలో శాయంపేట మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముకేష్ ఆధ్వర్యంలో "డప్పుల" ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాద్ లో జరిగే ర్యాలీకి



ఫిబ్రవరి 7న ప్రతి ఒక్కరి ఇంటి నుండి ఒకరు డబ్బుతో సాంస్కృతిక కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మార్పీఎస్ నాయకులకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కేంద్ర కమిటీ పోలీస్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్, వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అరకిల్ల దేవయ్య, గడ్డం బాబు, మసికె సదయ్య, గజ్జి సదయ్య, మాజీ ఎంపీటీసీ మామిడి సాంబయ్య, మాజీ సర్పంచ్ మసికె స దయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మల సంతోష్, మారేపల్లి కట్టయ్య, తుడుం రవీందర్, వరదరాజు, కొమ్ముల శివ, ప్రభాకర్, ఆకునూరి మహేష్, అరకిల్ల సుధాకర్ , పాపయ్య, కరణ్ బాబు, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై జక్కుల పరమేష్.

శాయంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ అన్నారు. శాయంపేట మండలం మాందారిపేట గ్రామంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు ఉండాలని వాహనదారులకు సూచించారు. గూడ్స్ వాహనాల్లో కూలీలను తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవని, జరిమానా విధించబడుతుందని వెల్లడించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ కుమారస్వామి, కానిస్టేబుల్స్ నరేష్, నవీన్ వున్నారు.

## అంకితభావంతో అంతర్జాతీయ స్థాయికి...

### ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అజీజ్ ఖాన్

### అంతర్జాతీయ ఖోఖో రెఫరీ రమేష్ కు సర్వత్రా అభినందన

ప్రభాతవార్త సుబేదారి:

అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీతో నిర్ణయాల వెల్లడించడంతోనే రాజారాపు రమేష్ అంతర్జాతీయ రెఫరీ స్థాయికి ఎదిగినట్లు హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ తెలిపారు. హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీలో ఖోఖో కోచ్ గా పనిచేస్తున్న రమేష్ ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ప్రథమ ప్రపంచ ఖోఖో పోటీలో రెఫరీగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆదివారం జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో రమేష్ అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ ఉన్నతమైన ప్రతిభ, సామర్థ్యాలతోనే రమేష్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. హనుమకొండ నుండి అంతర్జాతీయ స్థాయి రెఫరీగా రమేష్ వ్యవహరించడం ఓరుగల్లు క్రీడారంగానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ ప్రేరణతో భవిష్యత్తులో ఈ ప్రాంత క్రీడాకారులు అన్ని రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గత కొద్ది నెలలుగా హనుమకొండ జిల్లా క్రీడారంగం గణనీయంగా అభివృద్ధి చెందుతూ విభిన్న అంశాలలో రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా క్రీడా రంగానికి శుభదినం అన్నారు. జిల్లా ఖోఖో అసోసియేషన్ క్రీడాకారులతోపాటు రెఫరీలను ప్రోత్సహించడం మూలంగా అంతర్జాతీయ స్థాయి ఫలితాలు రావడం సంతోషదాయకం అన్నారు. రమేష్ నేటి తరం రెఫరీలకు ఆదర్శనీయమని కొనియాడారు. సన్మాన గ్రహీత ,అంతర్జాతీయ ఖోఖో రెఫరీ రమేష్ మాట్లాడుతూ లక్ష్యానికనుగుణంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించడంతోనే అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. నా చిన్ననాటి గురువులు, జిల్లా, రాష్ట్ర ఖోఖో సంఘం బాధ్యుల ప్రోత్సాహంతోనే అంతర్జాతీయ రెఫరీగా అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్, మహ్మద్ కరీం, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ రెఫరీ బోర్డ్ చైర్మన్ కుసుమ సదానందం, నిర్వహణ కార్యదర్శి రమణ, ఖోఖో అసోసియేషన్ బాధ్యులు రాంబాబు, స్వప్న, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు సృజన్ కాంత్, సారంగపాణి, బిన్ని లక్ష్మణ్ లు పాల్గొన్నారు .



# బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి..?

**అంకెల గారడి తో మాయ చేసి చూపించారు**

**బిఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త**

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ చారి విమర్శించారు.బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపు కున్నారని విమర్శించారు.బీజేపి అధికారం లోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీని ఎక్కడా ప్రస్తావించలేదని రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావన లేదన్నారు.ట్రైబల్ యూని వర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదు, ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద యెత్తున నిధులు కేటాయించి ఎన్నికలు లేని రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడం సరైంది కాదన్నారు.తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బడ్జెట్ సంక్షేమానికి కేవలం 1.2 శాతం మాత్రమే నిధులు కేటా యించడం వల్ల సంక్షేమ రంగాన్ని పూర్తిగా



నిర్వీర్యం చేశారని ఆరోపించారు బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురు మనిపించారని బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపటం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయటకు తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102 స్థానం నుంచి 150 స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ చెప్పాలన్న ఆయన తగ్గనున్న తలసరి ఆదాయం దేనికి సంకేతం అర్థం చేసు కోవచ్చున్నారు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిసురుహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు చెప్పలేదని దేశవ్యాప్తంగా దరిద్రపు రేఖకు దీవించిన కోట్లాదిమంది ప్రజలు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు .పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు కార్పొరేట్లు కట్టబెట్టి ఉంది 11 సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై శీతకన్ను విద్య , వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది వేతన సంఘటిత అసాంఘిక కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిలిగిందన్నారు. అవినీతిని నిరోధించమని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గుణంకాలు అవినీతిని పెరిగిందని సూచిస్తున్నా యని బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పరిచిందని బిజెపి పాలనలో ప్రభుత్వం ప్రమాదం తో పాటు దేశం దివాల తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు .రాష్ట్రానికి నిధులు తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని బిఆర్ఎస్ బిజెపితో లోపాయకారి ఒప్పందంకుదుర్చుకుందని ఆయన మండిపడ్డారు.




## వేతన జీవులకు బడ్జెట్లో గుడ్ న్యూస్

**రూ.12 లక్షల వరకు నో టాక్స్**

**ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకు ఊరట**

**టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు**

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్, మధ్యతరగతి వేతన జీవులకు గుడ్ న్యూస్ గా భావించ వచ్చని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూపాయలు 12 లక్షల ఆదాయం వరకు



ఎటువంటి పనులు చెల్లించాల్సిన అవసరం లేకుండా రిబేట్ ప్రకటించారని దీనితోపాటు కొంత ఆదాయపు పన్ను విధానంలో స్లాబులను మార్చారని దీనికి మరో రూపాలు 75000 స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూపాయలు 12 లక్షల 75 వేల వరకు పన్ను ఉండదని రాజు తెలిపారు. అంతేకాక మధ్యతరగతి ఉద్యోగులకు మేలు చేసిన నిర్మల సీతారామన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు టీఎన్జీవో యూనియన్ తరపున ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్న ఆలయ పనులు రిపీట్ను నేడు కేంద్రం పెంచడం కొంత ఊరట నిచ్చే అంశం అని రాజు అన్నారు. తెలంగాణకు జాతీయ బిజినెస్ స్కూలు కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ లాంటి బడ్జెట్లో ఉంటే బాగుండేదని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష కు నిరసనగా నేడు ములుగులో కాంగ్రెస్ పార్టీ ఆందోళన

**కార్యక్రమం ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**పెద్ద ఎత్తున తరలి రావాలి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**

ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారి పిలుపు మేరకు 3వ తేదిన ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చూపిన వివక్షత కు నిరసనగా ములుగు జిల్లా కేంద్రములో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసింది. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష



చూపించిందని ములుగులోని గిరిజన యూనివర్శిటీకి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. రెండు బీఏ కోర్సులతో తాత్కాలిక భవనంలో నడుస్తున్న ఈ యూనివర్శిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆశించిన మేర తెలంగాణకు నిధులు కేటాయించలేదు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం పట్టించుకోలేదని ఇలా అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆందోళన కార్యక్రమం విజయవంతం చేయాలి అని ఆయన పిలుపు ఇచ్చారు.

## సీతక్క కృషితోనే గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి

**కాటాపురం కు తప్పిన రోడ్డు కష్టాలు,,**

**ఎనిమిది గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు తోనె రవాణా సౌకర్యం**

**శతాబ్దాల కళనెవేరిన వేల**

**పదేండ్ల కాలం పాటు రోడ్డు సమస్య ఉండదు**



**తాడ్వాయి ప్రభాతవార్త(ఫిబ్రవరి౦1)** మారుమూల గ్రామాలలో రోడ్డు షమస్య లేకుండా ఉండెందుకు మంత్రిసీతక్క ప్రత్యేక దృష్టిపెట్టారు. మండలం లోని పెద్దగ్రామం అయిన కాటాపురం కు చిరకాలంగా ఉన్నటువంటి కాటాపురం రోడ్డుసమస్య వెంటాడుతుంది. కాంగ్రేసు నాయకులు మంత్రిదృష్టికి తీసుకెళ్లి ఈసమస్యను పరిస్కరించాలని చెప్పారు. ఈ కారమంలో ఈ గ్రామంతొ చుట్టుపక్కల గ్రామాలకు తత్సబందాలు ఉన్నాయి. కాబట్టి కాటాపురం క్రాస్ నుంచి పాతబస్తాండు అవతలకు సి,సి రోడ్డును మంజూరి చేశారు. ఈక్రమంలొ రోడ్డు నిర్మాణం కూడజరిగింది. రోడ్డుపనులు మాత్రంగానే ఉన్నాయని గ్రాస్తులు, చుటుపక్కల గ్రామాలప్రజలు కూడ హర్షంవ్యక్తం చేశారు. ప్రజలె కాకుండా ప్రజాప్రతి నిధులు,,మండలం అధికారులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. గతంలొ ఆర్టీసి బస్సుపాత బస్టాండులొ బస్సుతిరగడం గష్టంగా ఉండేది. ఇప్పుడు రెండు బస్సులు తిరిగేంత స్తలం ఉంది. వాహనాలు వెల్లేందుకు రోడ్డుసౌకర్యం బాగానె ఉందంటున్నారు. పశులను మేతకోసం ఇండ్లనుంచి బయటకు విడిసేటప్పుడు రోడ్డు ఇరుకుగా ఉండి, ఒకవైపున వాహనాలు, మరోకవైపున పశువులు ఇంకొకవైపున స్కూల్ సమయం అయిందనె ఆదుర్దగా పాఠశాల విద్యార్థులు,ఉపాద్యాయులు బలే ఇబ్బందులు పడేది. ఇప్పుడురోడ్డు నిర్మాణం కావడం మూలంగా అందరికి ఇబ్బందులు తొలగాయి. మంత్రి సీతక్కకృషి గ్రామనాయకుల ప్రోత్సాహం, మండలనాయకులు కృసిపలించింది.

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్..

***ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త***

ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరుగబోయే వెయ్యి గోంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ మాదిగ పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సి మర్రి గూడెం గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు తోకల శివ ఆధ్వర్యంలో గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎం ఎస్పీ వైస్ ప్రెసిడెంట్ వావిలాల సాంబశివరావు హాజరై మాట్లాడా రు.గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీం కోర్టు షెడ్యూల్ కులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అన్ని రాష్ట్రాల కంటే, షెడ్యూల్ కులాల వర్గీకరణ ముందు వరుసలో మాదిగ ఉప కులాల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపిందని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో వారికి అండగా ఉంటామని తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. వెంటనే ఏ బి సి డి లుగా వర్గీకరణ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు తోకల శివ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు యాసం మహేష్, వేల్పుల మనోజ్, ఎమ్మార్పి ఎస్ సీనియర్ నాయకులు కోకిల మల్లికార్జున, చెన్నం వంశీ, కొగిల ప్రవీణ్, తిరుపతి, రాంబాబు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలలో విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవు

**పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పంట పొలాలల్లో, అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చితే మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివారం నాడు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ప్రకటనలో తెలిపారు. పసర ఎస్ ఐ పోలీస్ స్టేషన్లో పాత నేరస్థులను పిలిపించి అవగాహన కల్పించామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వారిని ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడుతూ, కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం మరియు మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలు , ఉచ్చులు అమరుస్తున్నారు అని, వీటి వాళ్ళ మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని , గతం లో పసర పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలోఇటువంటి సంఘటనలు సందర్భాలు ఉన్నాయని , రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదు అని , దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఇక మీదట ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవరైన కరెంటు వైర్లు,ఉచ్చులు పెట్టినచో పసర పోలీస్ వారికి సమాచారం అందించాలని ఈ సందర్బంగా ఎస్ ఐ అచ్చ కమలాకర్ కోరారు.

# ఉచిత ఆర్థో జనరల్ మెగా వైద్య శిబిరం..





**250 మందికి వైద్య పరీక్షలు..**
**మందులు ఉచితంగా పంపిణీ..**

**ఏటూరునాగారం రూరల్ జనవరి 02, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,1,50,000 రూ విలువగల మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఏటూరునాగారం పోలీస్ మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఏటురునాగారం వారి సౌజన్యం తో, న్యూ వన్ అపోలో హాస్పిటల్ ఏటూరునాగారం మరియు దాత్రి ఆర్థోపెడిక్ సైక్రియాట్రి హాస్పిటల్ వరంగల్ వారి సహకారంతో ఉచిత ఆర్థో జనరల్ మెగా వైద్య ఉచిత శిబిరం, ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం ను సంయుక్తంగా ఏటూరునాగారం గ్రామీణ ప్రాంతంలో ఆదివారం షిరిడి సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం ను స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్, వైద్యాధికారులు, ఆలయ సిబ్బంది వైద్య శిబిరం ను ప్రారంభించారు. పేద మధ్య తరగతి వర్గాలు ఎక్కువగా ఉన్న మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంతం ఏటురునాగారం లో అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి గ్రామీణ ప్రజల కోసం తీసుకురావడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కార్పొరేట్ ఆసుపత్రిలో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి ఉచితంగా తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అంద జేయడం జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య నిపుణులు, వైద్యాధికారులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వచ్చి సేవ చేయడం నిజం గా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం మొదలైన రంగాలలో ప్రాధాన్యమిచ్చి ఆదర్శ ఆరోగ్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం అందరం సంయుక్తంగా కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం స్థానిక ఎస్సై తాజుద్దీన్, షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, వైద్య నిపుణులు డాక్టర్ అంబటి అజయ్ కుమార్, ఎముకలు కీళ్ల మరియు వెన్నుముక వైద్య నిపుణులు డాక్టర్ నమ్రత దేవులపల్లి, నరములు మరియు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ డి రామారావు ఎంబీబీఎస్, ఎండి, బీపీ షుగర్ అస్తమా జనరల్ వైద్య నిపుణులు వైద్యశాల మేనేజర్ అనిల్ రాజు, సిబ్బంది వెంకటేష్, నికిత, రమేష్, రాకేష్, అంకిత, సృజన్ మరియు ఆలయ కమిటీ చిందుకూరి వెంకటరావు, బచ్చు సతీష్ కుమార్, కదివేండి నర్సింహా చారి, ఎగ్గడి జగదీశ్, గౌరయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త



## మిని జాతర నిర్వహణకు రంగంసిద్ధం

**ముమ్మరంగా జంపన్నవాగలో పనులు**
**అందు బాటులోకి రోడ్ల మరమత్తులు**
**సమాయత్తంగా సమ్మక్కసారలమ్మ పూజారులు.**
**మేడారంలో పోటెత్తినభక్తులు**



**తాడ్వాయిప్రభాతవార్త(ఫిబ్రవరి02)** మినిజాతరకు రంగం సిద్ద మవుతుంది.ఫిబ్రవరి తేదీ 12,,1314 15 మాఘశుద్దపౌర్ణమి ని పురస్కరించుకొని పూజారులు గ్రామాల్లోని ఆలయాలను శుద్ది కార్య క్రమాలకు సన్నద్దం అవుతున్నారు. ఈక్రమంలో భక్తులు చత్తీష్ గడ్, మహరాష్ట,మద్యప్రదేశ్, పొరుగు దేశాల నుంది వేలాదిగా ఆదివారం తరలివచ్చారు. గద్దెలు భక్తులతో పోటెత్తి పోయాయి. ఇసుక పోస్తారాలని విదంగా ఉన్నాయి అర్చిగేటు ముందునుంచి గద్దెలదాక భక్తులు కిటకిట లాడిపోయారు. జంపన్నవాగులో నల్లాలకింద పుణ్యస్నానాలను ఆచరించారు. నల్లాల పనులు కూడ ముమ్మరంగా చేస్తున్నారు. బుధవారం రోజుకు అందుబాటులోకి వచ్చేఅవకాశం ఉందంటున్నారు నీటిపారుదల అధికారులు కూడ ఊపిరి పీల్చుకున్నారు. మినిజాతర ఎనిమిదిరోజులే మిగిలింది. అధికారులకు చమటలు పట్టాయి. తాగు నీటిపనులు అందుబాటులోకి వచ్చాయి నీటిని భక్తులు తాగిదాహం తీర్చు కుంటున్నారు. పోలీసులు జాతర పరీసరాలను తమఅదుపులోకి తీసుకున్నారు. ఊరిలోని బొర్డ్రాయి, ఐటిడీఏ క్యాంపుకార్యాలయం, జంపన్నవాగు, ఊరట్టంక్రాస్, చింతల్ నార్లాపురం, ఆర్టీసి వైజంక్షన్ ఏరియాలలో భద్రతాచర్యలు చేపట్టారు. భక్లుల వాహనాలను రోడ్లమీద నిల్వలేకుండా పార్కింగుస్థలాలకు పంపించారు. మేడారంలోని జాతరపరిసరాలలో ముమ్మరంగా పనులజాతరను తలపిస్తుంది. అటవీశాఖ, ఆర్టీసి మినహ మిగతాశాఖల పనులన్నీ దగ్గరపడ్డట్టు తెలుస్తుంది. విద్యుత్ శాఖ, తాగునీటిపనులు ఎండోమెంట్ పనులు ముందస్తుగా పూర్తయినాయి. ఇంకామినిజాతర ఎనిమిది రోజులె ఉన్నప్పటికి భక్తులు ముందస్తుగా మొక్కులు ఇస్తున్నారు. జాతరకు మళ్లీవస్తుంటారు. ఐటిడీఏ అధికారులు మాత్రంకన్నెత్తి చూడక పోవడం నిర్లక్షానికి నదర్సణంగా తెలుస్తుంది.

## కార్పొరేట్లకు దోచిపెట్టె బడ్జెట్

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పసర పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై బడ్జెట్ పై మాట్లాడారు. రైతు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న ఇంతవరకు బడ్జెట్లో ఊసలేదని విమర్శించారు. భీమ రంగంలోపటికీ 100 విదేశీ పెట్టబడులను ఆహ్వానించడం ద్వారా ఎల్ఐసి లాంటి భీమ సంస్థలు నష్టపోతాయని ఇది దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్లో అత్యధిక భాగం కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని విద్య ఉపాధి అవకాశాలకు సరైన నిధులు కేటాయింపు లేదని దేశం వృద్ధి చెందాలంటే ఎనిమిది శాతం జీడీపీ సాధించినప్పుడు మాత్రమే అభివృద్ధిలో కొనసాగుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్ లేదని ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై ప్రత్యక్ష పరోక్ష బారాలు పడి ధరలు ఆకాశానంటే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ బిజెపి నుండి 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని బీహార్ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు. మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి , కొట్టే కృష్ణారావు, అంబాల పోషాలు, మంచాల కవిత, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, సామ మహేష్, చల్ల పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**మేడారం వచ్చే వాహనదారులకు అవగాహన కల్పించిన పసర ఎస్ ఐ**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో 163 వ జాతీయ రహదారీపసర పోలీస్ స్టేషన్ పరిధిలోపసర చౌరస్తా లో ఆదివారం సాయంత్రం నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. మేడారం వచ్చే వాహన దారులకు అవగాహన కల్పించి ఈ సందర్భంగా ఎస్సై అచ్చు కమలాకర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడుపితే, జరగరానిది ఏదైనా జరిగితే మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపే ముందు పళ్ళు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆయన వాహనదారులకు సూచించి నారు. మేడారంకు వెళ్లి వచ్చే భక్తులు వాహనాలు తమ పరిధిలో నడపాలని అధిక స్పీడుతో వెళ్లారాదని నిర్దేశించిన మార్గాల గుండా వారి గమ్యాలకు నెమ్మదిగా చేరుకోవాలని భక్తులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్నికి భూక్య సుమలత ఆర్థిక సాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండల అధ్యక్షులు వెంకటకృష్ణ సూచనల మేరకు, పసర నాగారం చెందిన తోకల రాము అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు భూక్య సుమలత పరామర్శించి 2000. వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను , వేల్పుల సాంబయ్య, తిక్క దుర్గారావు , గాజుల కిరణ్ , తోకల రాంబాబు ,గాజుల సతీష్ ,రాంప్రసాద్, రామకృష్ణ, మడిపల్లి పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాతవార్త



ఈనెల 7న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్ష డప్పులు,,,, వేయి గొంతులు,,, కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు పోస్టర్ ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలవాల సంజీవ్ మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ మునుగోరి లక్ష్మణ్, మునుగూ రిశంకర్, తడగొండ శీను, విజేందర్, సంజీవ్ ,అడువాల సురేష్, గంగార్నా,శ్రీనివాస్ పాల్గొన్నారు

# రైతుల పాలిట శాపంగా కేంద్ర బడ్జెట్

## - రైతుసంఘం జిల్లాకార్యదర్శి భూక్య చందునాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

శనివారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసేవిధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసన జిల్లా వ్యాప్తంగా బడ్జెట్ పత్రాలను తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో దహనం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా చందునాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ2025-26బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని, రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేసే హామీలో భాగంగా నిధుల కేటాయింపులు లేవని కిసాన్ సమ్మన్ నిధి ఊసేలేదని, ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికి వదిలేసిందని, పంటలబీమా పథకాన్ని నిర్ద కేటాయింపుల్లో తీవ్రఅన్యాయం జరిగిందని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కనీస గిట్టుబాటు ధరలచట్టం ఈ పార్లమెంట్లో చేయాలని నూతన జాతీయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం పదేపదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అన్నారు. పది సంవత్సరాలనుండి ఇదే ధోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని, 2026 యూపీబడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటులేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు. ఇది కేంద్రబడ్జెట్ లా లేదని, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాఉందన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏంసాధించినట్లు అని విమర్శించారు. తెలంగాణతో తమకు



బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని. బీజేపీపార్టీ తీరువల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని, కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26వేలకోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్‌లో బీహార్‌కు మరిన్ని వరాలజల్లు కురిపించారు. బీహార్‌లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ, బీహార్‌లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 8సీట్లు ఇచ్చి బీజేపీని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8మంది బీజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశప్రజలు గమనించాలన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

*నర్మెట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని ఇసుకబాయితండాకు చెందిన ఎస్టీసెల్ మండల



అధ్యక్షుడు రాజ్‌కుమార్ శుక్రవారంరోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడగా హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈసందర్భంగా చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి ఆసుపత్రికి వెళ్లి రాజ్‌కుమార్‌ను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

## ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. ఒకరు మృతి

*జనగామ టౌన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఒకరు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆదివారం





మధ్యాహ్నం జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి... జనగామ జిల్లా తరిగొప్పుల మండలం కూటిగల్ ప్రాంతం రెడ్యానాయక్ తండావాసికి చెందిన ధరావత్ విజయ్‌కుమార్ ఆటోలో బ్రిడ్జిపై వెళ్లుతున్న క్రమంలో ఆర్టీసీ బస్సు ఆటోను వెనుకనుంచి ఢీకొట్టింది. ఈసంఘటనలో విజయ్‌కుమార్ తలకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈసంఘటనపై పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిద్దేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొడవటూర్ సిద్దేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని డిసిసి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



అన్నారు. బచ్చన్నపేట మండలం లోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్‌గా ఆముదాల మల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నూతన ఛైర్మన్ ఆముదాల మల్లారెడ్డి 13మంది కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలన్నారు. అనంతరం సిద్దేశ్వర ఆలయకమిటీ ఛైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి మండలకమిటీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయఅభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండలనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఈవిషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :*

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని



పడమటికేశవాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం పడమటి కేశవాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ రోజువారి దినచర్యలో భాగంగా తన సొంత వ్యవసాయ భూమిలో మలబరితోటను చూసుకుంటూ అక్కడే ఫామ్‌లో ఉంటున్నాడు. ఆదివారం మలబరి తోట చూసుకోవడానికి రోజు వచ్చే పనివాళ్ళు మృతుడి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఫామ్‌లో ఉన్న ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బాత్రూంలో కరెంటుషాక్ తగిలి పడిపోయి ఉన్నాడని, వెంటనే అతని భార్యయూన్సీకి సమాచారం సమాచారం అందించగా వచ్చి చూడగా మల్బరీ తోటలో వాడే వాటర్ ఫ్రీజర్ (స్ప్రే) గన్‌తో బాత్రూం క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా, మృతుడి భార్య యూన్సీఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి ఎస్ఐ హమీద్ దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రబడ్జెట్లో కార్మిక వర్గానికి మొండి చేయి

### -బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

*నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

2025- 26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్రచట్టం తీసుకువడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఆ దిశగా బడ్జెట్లో కేటాయింపులు, కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టంలో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారని దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్, ఎన్ఆర్‌హెచ్ఎం, సర్వశిక్ష అభియాన్‌లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడా నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం



లాంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్‌లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టారు. ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# విజయవంతమైన ఐఎంఏ ఉచిత వైద్య శిబిరం.

### సేవలను సద్వినియోగం చేసుకున్న నక్కలపల్లి వాసులు

### శిబిరాన్ని సందర్శించిన మామునూరు సిఐ రమేష్..

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలతోపాటు నక్కలపల్లి చుట్టుపక్కల ఇటుక బట్టీల లో పనిచేసే కార్మికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి సూచనలతో కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ పర్యవేక్షణలో వివిధ విభాగాల ప్రత్యేక వైద్యులు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు శిబిరానికి వచ్చిన వారికి పరీక్షించినారు. ఉచితంగా బిపి, చక్కెర వ్యాధి, రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి ఈసీజీ తీశారు. అనంతరం ఉచితంగా ఔషధాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మామునూరు సిఐ రమేష్ హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించిన వైద్యుల బృందాన్ని, ఆస్పత్రి సిబ్బందిని గ్రామ ప్రజలను వైద్య శిబిరం పెట్టినందుకు అభినందించారు. శిబిరం ముగిసిన అనంతరం ఐఎంఏ కార్యదర్శి అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 150 కి పైగా ప్రజలు వైద్య సేవలు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఈ ఎన్ టీ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, కంటి వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రేవంత్, డాక్టర్ జటాధర్, ఎముకల వైద్యులు శిరీష్, స్త్రీ వైద్య నిపుణులు మంతెన శిరీష, మానస శ్యామల, ఉచిత వైద్య శిబిరం ఆర్గనైజర్ వెల్డి రాజేందర్, ఉసిల్ల కుమార్, గ్రామ పెద్దలు ఉసిల్ల మల్లయ్య, మన్నే బాబురావు, సాదు రాజశేఖర్, బన్న కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీవెంకటేశ్వర ఆలయ పునరుద్ధరన పూజాధికాలు

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ పునరుద్ధరణలో భాగంగా కూర్మయంత్రశంకు పూజలు జపములు ప్రారంభమయ్యాయి. అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు



దుబ్బా రమేష్, కార్యదర్శి వేమిశెట్టి శ్రీనివాస్, సభ్యులు చింతల నిరంజన్, రామగోని సుధాకర్, వీరమనేని వెంకటేశ్వరరావు, పట్టణ ప్రముఖులు పెండెం రామానంద్, మేరుగు లక్ష్మణ్‌బాబు, పాలాయి రవి, ప్రముఖులు పాల్గొన్నారు.

**-ముగ్గుపోయు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి....**

ఈ నెల 7ఫిబ్రవరి(శుక్రవారం) ముగ్గుపోయుట కూర్మ యంత్ర ప్రతిష్ఠశంకు ప్రతిష్ఠలకు ప్రధాన అర్చకులు వెంకటాచార్యులు ముహూర్తం నిర్ణయించగా ఈ కార్యక్రమానికి భక్తులందరు విచ్చేసి వాస్తు పూజలో పాల్గొని నవధాన్యాలు ముత్యం, పగడం, బంగారం, భక్తితో ఆధ్యాత్మిక భజనలు పారాయణాలు చేసి సమర్పించి భగవత్ కృపకు పాత్రులు కావాలని అధ్యక్షులు కోరారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండలంలోని రామతీర్థం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పథకాలలో భాగంగా నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి, ఇండ్లులేని పేదలకు 33 ఇందిరమ్మ ఇండ్లు, 71 ఆహార భద్రత(రేషన్) కార్డులు ఆత్మీయ భరోసా కింద 20కి పైగా రైతులకు ఇవ్వడం ఆనందంగా ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు శ్రీను, ఉపాధ్యక్షులు చిర్ర నరేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎండి తహరా, మండ కల్పన, బద్ది సంపత్, పొదిల శోభన్‌తో పాటు పొదిల అశోక్, మేరుగు చందర్, మంద శోభన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి ఆధారిత బడ్జెట్

### మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి సంగీత

పరకాల ఫిబ్రవరి 2( ప్రభాత వార్త )

పేద, మధ్యతరగతి,రైతులు, చిరు వ్యాపారుల యువ పారిశ్రామికవేత్తల అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని మహిళా మోర్చా మాజీ జిల్లా ప్రధాన



కార్యదర్శి ఆర్.పి సంగీత అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించి, ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలబెట్టే బడ్జెట్ గా ఉందన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా మరింత పరిపుష్టం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందన్నారు. ఇటు సంక్షేమానికి, అటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం సమతుల బడ్జెట్‌ను రూపొందించిందని హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో లోపాలను వెతికే వారంతా దేశాభివృద్ధికి వ్యతిరేకులేని మండిపడ్డారు. మధ్యతరగతి ప్రజలకు ఆదాయ పన్ను పరిమితి రూ. 12 లక్షల వరకు పెంచడం గొప్ప విషయమన్నారు. దేశీయంగా తయారీ పరిశ్రమలకు మద్దతు స్టార్టప్‌లను ప్రోత్సహించడమే లక్ష్యంగా క్రెడిట్ గ్యారంటీ రూ.ఐదు కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు సాధారణ విషయం కాదన్నారు. ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రోత్సాహక పారిశ్రామికవేత్తల కింద రూ.2కోట్ల రుణాలు ఇవ్వడం, ఆరోగ్య రంగంలో కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి భవిష్యత్తు ఆహార భద్రత కోసం రెండో జన్యు బ్యాంకు ఏర్పాటు, వంద జిల్లాలను ఎంపిక చేసి వ్యవసాయంలో అధునాతన పద్ధతులను తీసుకరావడం చరిత్రలో మరిచిపోలేదన్నారు. దేశంలో వెనకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం గోడౌన్లు, ఇరిగేషన్, రుణ సౌకర్యాల కల్పన వంటి నిర్ణయాలు గొప్పవన్నారు.

# మాజీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన ధర్మారెడ్డి

పరకాల ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి ఇటీవల మృతిచెందడంతో ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట మాజీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి..పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల రవీందర్ తండ్రి పెండ్యాల సమ్మయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందగా ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమ్మయ్య నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన వడ్ల మల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరార్శించారు.ఆయన వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.




# అక్రమంగా గుట్టుగా గుట్కా విక్రయాలుటాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త

అక్రమంగా ఈజీ మని ఆర్జించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా,పొగాకు ఉత్పత్తులను ఎటువంటి అనుమతులు పొందకుండా గుట్టుగా చట్ట విరుద్ధంగా అక్రమంగా నిషేధిత ఉత్పత్తులు



విక్రయిస్తున్న వ్యాపారి దుకాణంపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడి చేసి ప్రభుత్వ నిషేధిత గుట్కా ఉత్పత్తులను పట్టుకున్నారు. ఈ దాడిలో 21 వేల 20 రూపాయల విలువ చేసే పది రకాల నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులను నిల్వలను పట్టుకొన్నారు. హసన్ పర్తి మండలం మంత్రపురి కాలనీ లోని వ్యాపారి కందుకూరి భిక్షపతి షాప్ పై టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ బాబులాల్ నేతృత్వంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందం దాడి చేసింది. తదుపరి చర్యల కోసమై నిందితుడైన కందుకూరి భిక్షపతిని అరెస్ట్ చేసి కాకతీయ యూనివర్సిటీ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో యువకులు పోలీసులపై దాడి

నెక్కొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు ముందు ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇద్దరు యువకులు మద్యం మత్తులు హల్చల్‌చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంకు ముందు ఉన్న కూరగాయాల దుకాణం వద్ద మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తన వాహనంపై మా కంటే ముందుగా నెక్కొండ నుంచి నర్సంపేట వైపు వెళ్తుండగా ఆటో దాటేయడంతో కోపానికి గురైన సదరు యువకులు ఆటో డ్రైవర్‌పై, ఆటోలో ఉన్న ఓ వృద్ధునిపై కూడా దాడి చేశారు. మద్యం మత్తులో ఉన్న మండల కేంద్రానికి చెందిన ఉల్లేరావు ప్రణీత్ దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన జెట్టి రాఱ దాడి చేశారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ 100కి డయల్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్ అక్షయ్, హోంగార్డు చిమ్ము నాయక్ మద్య మత్తులో ఉన్న వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తరలించే క్రమంలో వారి వద్ద ఉన్న పోలీస్ ట్యాబ్‌ను లాక్కోవడానికి ప్రయత్నించి, పోలీసులపై దాడి చేశారు. పోలీసులు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.



# క్రీడలతో.. మానసిక శారీర ప్రశాంతత లభిస్తుంది..

## కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

క్రీడలతోనే శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ ఆర్





క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటల పోటీలను ప్రణవ్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ప్రణవ్ టాస్‌వేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్‌కు దూరంగా ఉంటూ, యువతి, యువకులు మైదనానికి దగ్గరగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని ఆరోగ్యం బాగుంటే ఏదైనా సాధించవచ్చని క్రీడలను తానుఎప్పుడు ప్రోత్సాహిస్తానని క్రీడల పట్ల తనకు మక్కువ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ కప్ నిర్వాహకులు రాజు సతీష్, జమ్మికుంట పట్టణ నాయకులు సాయిని రవి, గూడెపు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దొడ్డె సదానందం, అనిల్, పూదరి రేణుక శివకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా టిపిటిఎల్ఏ సభ్యుల సన్మానం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలో కరోనా సమయంలో 2020 సంవత్సరంలో ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన టిపిటిఎల్ఏ (తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్) అనే సంఘం మొదట 40 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 570 మంది సభ్యులకు చేరుకొని ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి సంఘంగా గుర్తింపబడింది. గత ఆదివారం జరిగినటువంటి ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా రహమాన్ ఖాన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనికి సంబంధించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని స్థానిక పివిఆర్ గార్డెన్ లో నిర్వహించారు. టిపిటిఎల్ఏ అధ్యక్షులుగా రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సదయ్య, రాజశేఖర్, కోశాధికారిగా ఆకుల పద్మ, మీడియా కన్వీనర్ గా మహమ్మద్ అంకూస్, సలహాదారులుగా కిషన్ తో పాటు ప్రతి పాఠశాల నుండి ఒక్కొక్కరిని ఎగ్జిక్యూటివ్ బాడీలోకి తీసుకోవడం జరిగింది. వీరందరి చేత టిపిటిఎల్ ఏ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఎలక్షన్ కమిటీ సభ్యులు, టిపిటిఎల్ఏ మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, హుజురాబాద్ కాకతీయ కాలేజీ చైర్మన్ వేణు మాధవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఎస్సీ వర్గీకరణ అమలుకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే చారిత్రాత్మక లక్ష డప్పులు వేల గొంతుల మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కరపత్రాలను ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలు 59




ఉపకులాల ప్రజలందరికి దక్కే విధంగా ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు ఆగస్టు నెలలో సమర్థిస్తూ తీర్పునిచ్చిందని, ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికి న్యాయం చేయాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రపంచ చరిత్రలో నిలిచే లక్ష డప్పులు వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు హుజురాబాద్ డివిజన్ లో అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీధర్, సామాజిక సహాయకర్త వర్దినేని రవీందర్ రావు, ఎమ్మెస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, లక్ష డప్పులు వేల గొంతులు హుజురాబాద్ డివిజన్ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష, డివిజన్ ఇంచార్జీ తుంగ ఆంజనేయులు, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొడ్డు ఐలయ్య, బొరగాల సారయ్య, ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర నాగరాజు, వేల్పుల రత్నం, మెలుగు శ్రీనివాస్, మోరే మధు, ఆకినపల్లి ప్రవీణ్, మెలుగు అనిల్, కలకోటి శ్రీనివాస్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

**-- జమ్మికుంట గాంధీ చౌరస్తాలో....**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళ ప్రదర్శన పోస్టర్ మండల ప్రధాన కార్యదర్శి వెయ్యి గొంతులు లక్ష డప్పులు కళ ప్రదర్శన నిర్మాణ కమిటీ వాసాల సారయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళ ప్రదర్శన తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భారత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మహాకళ ప్రదర్శన నిర్వహణ కమిటీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆకినపెల్లి శిరీష ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు బోయిని సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆకినపెల్లి సమ్మన్న, ఈర్ల నాగరాజ్, వైస్ ప్రెసిడెంట్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల రాజు, మహా కళ ప్రదర్శన నిర్వహణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరాములు, కళ ప్రదర్శన కరీంనగర్ జిల్లా కార్యదర్శి జీడి మోహన్, జీడి సదానందం, కోడెపాక రక్షిత్, సీనియర్ నాయకులు గుండ్ల గణపతి, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాలకు న్యాయం చేయాలని మంత్రి పొంగులేటి కి వినతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

మాల, మాదిగల తో కలపకుండా బేడ బుడగ జంగాలను ఉప కులాలుగా చేర్చి 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. ఈ సందర్భంగా తమ విజ్ఞప్తిని మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కళ్లెం ముత్తు తదితరులు పాల్గొన్నారు.




# బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దాం

**-- బాల వికాస సేవలు అభినందనీయం**

**-- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(ఆనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాల వికాస పిల్లలకు తినిపించారు. బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో




ఇబ్బందులు పడుతున్నామని, బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కో ఆర్డినేటర్లు, సభ్యులు, కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, దీక్షిత్ గౌడ్, నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి రెడ్డి, ఎండి. రషీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాల వికాస కో ఆర్డినేటర్లు సుజాత, అమూల్య, బాలవికాస సభ్యులు, వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు.

# తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన రిటైర్డ్ ఎంప్లాయిస్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ను జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ చైర్మన్ పదవిని విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రిటైర్డ్ ఎంప్లాయిస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శ్రీధర్ రావు, మోహన్ రావు, విఠల్ రావు, సుధాకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుకు కొనసాగడం పరిపాటి కాని తాను ఏ అభివృద్ధి చేయకపోగా గత ప్రభుత్వం మంజూరి చేసిన అభివృద్ధి పనులను కూడా అడ్డుకున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఖానాపురం మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి మండలంలో ఆగిపోయిన రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ పాలనతో తాను శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో మారుమూల తండా, గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయడం జరిగిందని, సదరు పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తయి కంకర పోసిన దశలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ముందు చూపు లేకుండా, ఒక విజన్ లేకుండా పనులు రద్దు చేయడం జరిగిందన్నారు. పనుల నిలుపుదలతో తండాల, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలతో 100 కిలో మీటర్ల మేర రోడ్డు పనులు నిలిచిపోయి మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవడం మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటీవల నియోజకవర్గంలో చూశామని ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు. అభివృద్ధి అనేది నిరంతరమైనది రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అన్నారు. పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రెస్ ప్రభుత్వం మొదలెట్టిన డ్రామాను ప్రజలు పసిగట్టారన్నారు. గ్రామాల్లో, తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకొని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే మీకు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్ల పనులు అర్ధాంతరంగా ఆపేసి, నిధులు మళ్లించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాదానం చెప్పాలి. మీ చర్యలకు బారీ మూల్యం చెల్లించుకోకపతప్పదన్నారు. గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరి ఇచ్చి టెండర్లు పూర్తి చేస్తే కాంగ్రెస్ వచ్చినాక మూడుతట్టల మట్టి కూడా తీయలేదో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమాదానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యలు పాల్గొన్నారు.



## కార్పొరేట్ బడాబాబుల అనుకూల బడ్జెట్

### -ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడు కొంత్తకొండ రాజమౌళి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సామాన్య ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చి కార్పొరేట్ బడాబాబుల అనుకూల బడ్జెట్ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఆదివారం ఆయన




మాట్లాడుతూ బిజెపి అనుకూల రాష్ట్రాలకు వేలాది కోట్ల రూపాయలు కేటాయించి తెలంగాణకు మొండి చేయి చూపిందన్నారు. ఉద్యోగాల కల్పన ప్రస్తావన లేకుండా, వ్యవసాయ రంగంపై గతంలో ఉన్న ఎరువుల సబ్సిడీ తగ్గిందన్నారు. రూ.23వేల కోట్ల రూపాయలు బిజెపి అనుకూల రాష్ట్రాలకు కేటాయించి, తెలంగాణకు అరా కొర నిధుల రూపంలో చెల్లించిన ఈ రకంగా వివక్ష చూపడం తెలంగాణ రాష్ట్రంపై ఉన్న కపట ప్రేమ అర్థమవుతుందన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టడంలో బబిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఎంపీలు ఘోర వైఫల్యం చెందారన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఫలితం శూన్యమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, గ్రామ పార్టీ కార్యదర్శి అనుముల రమేష్, గుర్రం రవి, ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్వన్‌రెడ్డి బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. మండలంలోని పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన నాంపల్లి కృష్ణవేణి అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందింది. అలాగే చెన్నారావుపేట గ్రామానికి చెందిన గట్ల నర్సయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు చేరుకొని వారి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురారి రవి, మాజీమండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, కుండె మల్లయ్య, ఎండి రఫీ, జన్నుతల మహేందర్‌రెడ్డి, అమ్మ రాజేష్, కందగట్ల సాంబయ్య, గట్ల కిష్టయ్య, పోలెపల్లి రమేష్, నాంపెల్లి మల్లయ్య, బషీర్, తదితరులు ఉన్నారు.



## రుద్రగూడెం జడ్పిహెచ్‌ఎస్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం జడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2004-2005 సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 20 ఏళ్ల పూర్తికావడంతో సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్, బెంగుళూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడి 50మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయురాలు రమాదేవి, ఆత్మశాంతి కోసం నివాళ్లర్పించారు. పాఠశాల హెచ్ఎం సరోజన దేవి, అనితరాణి వేడుకలను ప్రారంభించారు. అప్పటి ఉపాధ్యాయులు రామారావు, రాజిరెడ్డి, సదయ్య, గిరదరచారిలను శాలువ, పూలమాలలో సన్మానించారు. అనంతరం వారి చిన్నతంలో చేసిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు. నాడు మేము చదువుకున్న పాఠశాలకు భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చిన తమవంతు సహాయం చేసి రుణం తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాగితపు పూర్ణచంద్రచారి, కూస రాజు, సాయిరాజు, ఆర్.రాజు, సవిత, సమత, మేనక అనూష తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## యుద్ధబేరికి తరళిన ముదిరాజ్‌లు

దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీ రాజకీయ



యుద్ధబేరికి భారీగా తెలంగాణ ముదిరాజ్ మహాసభకు వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో ఆదివారం హన్మకొండలో జరిగే బీసీ రాజకీయ యుద్ధబేరికి ముదిరాజ్‌లు భారీగా తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ దుగ్గొండి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పల్లె రమేష్, ముత్యాల స్వామిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు అందజేత

దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఆదిలాబాద్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ సెలక్షన్ టోర్నమెంట్‌కు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరి మహ్మద్ అబ్దుల్‌ఖాన్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్‌రెడ్డి రామ్‌రెడ్డి, కబడ్డీ



అసోసియేషన్ ప్రెసిడెంట్ బీమగాని ముఖేష్, జాయింట్ సెక్రటరి కక్కెర్ల మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరి నాగెల్లి రవీందర్, టీడీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మాటేటి పవన్, మద్దెబోయిన ప్రశాంత్‌లు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ స్టేట్ కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనడం జరుగుతుందన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండుసున్నా

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి గుండుసున్నాను మిగిల్చారని కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన రాకపోవడం అన్యాయం ఎన్నికలు వచ్చినప్పుడే బిజెపి నాయకులకు తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారా ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపిలను ఇచ్చిన తెలంగాణకు మీరు ఇచ్చే బహుమతి ఇదేనా తెలంగాణలో బిజెపి పార్టీ పూర్తిగా వైఫల్యం చెందింది అనడానికి 2025-26 బడ్జెట్ నిదర్శనం చీటికి మాటికి ప్రెస్‌మీట్‌లు పెట్టి బిఆర్ఎస్ నాయకులు 2025-26 బడ్జెట్‌పై స్పందించకపోవడం చూస్తుంటే బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకోవాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.



# ఇది సంక్షేమ బడ్జెట్

## ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ

### బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి గారు పేపర్ ప్రకటన విడుదల చేయడం జరిగిందిపేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప క్నా ర్యపత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు.అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది.



తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరుతున్నామన్నారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా ధన ధాన్య క్రుషి యోజన పథకంను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతోపాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతోపాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నారు. మొత్తంగా నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (202526) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్ , దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా, ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదనీ అన్నారు.

# గిరిజనులకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ నాయక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబా జన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల



ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తా మని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు.

జయశంకర్ వార్త



# అంకెల గారడితో మాయ చేసి చూపించారు

## సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్

### జిల్లా కాంగ్రెస్ పార్టీ (ఎస్ సి) విభాగం చెర్మన్ దండు రమేష్

*మల్హార్ రావు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ ప్రజలకు అంకెల గారడితో మాయ చేసి చూపించారని,ఆశల పల్లకిలో ఊరేగించి ఉసూరుమనిపించారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ దండు రమేష్ విమర్శించారు.బడ్జెట్ పెంచి చూపిస్తున్నప్పటికి లక్ష కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు, పేదరికం నుండి 25 కోట్ల మందిని బయటకు తీసుకువస్తే మన దేశం ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పాలన్న ఆయన, తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలన్నారు.దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని, దేశ వ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది ప్రజలకు నేటికి కనీస సౌకర్యాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు, పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను కార్పొరేటర్లకు ,సంపన్నులకు కట్టబెడుతుందన్నారు.11 సంవత్సరాల బిజెపి పాలనలో పేదల సంక్షేమంపై సీతకన్ను,విద్య వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది,వేతన జీవులకు సంఘటిత,అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. అవినీతి నిర్మూలించామని చెప్పుతున్నప్పటికి దేశంలో అవినీతి పెరిగిందని ప్రభుత్వ గణాంకాలే సూచిస్తున్నాయి.బిజెపి పాలన దేశాన్ని దివాళా తీయించిన యుగమని అభివర్ణించారు, ఈ బడ్జెట్ అన్ని రాష్టలను కలుపుకుని ఏర్పడ్డ భారతదేశ బడ్జెట్ కానీ వార్షిక బడ్జెట్ లో బిజెపి(ఎన్డీఏ) పాలిత రాష్ట్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి మాత్రం మొండిచేయి ఇవ్వడం దారుణం అన్నారు.తెలంగాణ ప్రజలు బీజేపీకి ఎనిమిది మంది ఎంపీ లను అందించారు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు కానీ ఈ బడ్జెట్ లో తెలంగాణకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు.ఈ బడ్జెట్ దేశప్రజలను నిరాశ పర్చిందని,బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు,దేశం దివాళా తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# నేటి నుంచి జిల్లాలోని వివిధ శాఖలతో పోలీసు శాఖ క్రికెట్ టోర్నమెంట్

## పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు క్రీడలు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నేటి నుంచి జిల్లాలోని వివిధ శాఖలతో క్రికెట్ టోర్నమెంట్ తో పాటు పోలీసు అధికారులు సిబ్బందికి పలు క్రీడలు నిర్వహించనున్నట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు ఈ నెల 3 నుంచి 6 వరకు కొనసాగనున్నాయని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో రెవెన్యూ శాఖ, జెన్కో, జ్యుడిషరీ, సింగరేణి, మీడియా, ఎక్సైజ్, అటవీ శాఖ జట్లు పాల్గొననున్నాయని, క్రీడలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంతో పాటు, కాకతీయ స్టేడియం లో జరగనున్నాయని ఎస్పి పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బందికి 10 ఈవెంట్స్ లలో క్రీడలు నిర్వహించ నున్నామని, క్రికెట్, 100 మీటర్స్, 400 మీటర్స్, 4 400 రిలే, హై జంప్, లాంగ్ జంప్, టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్/ షట్టిల్ వాలీబాల్ తో పాటు పలు క్రీడలు నిర్వహించనున్నామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీ శక్తిగా ఎదుగుతుంది

## మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య

*మహబూబాబాద్ ఫిబ్రవరి2. ప్రభాతవార్త.*

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య అన్నారుతెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యండి ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా బండి పుల్లయ్య గారు మాట్లాడుతూ ఏపీలో టిడిపి అధికారంలోకి రావడంతో తెలంగాణ తెలుగుదేశం



పార్టీ శ్రేణుల్లో ఎక్కడ లేని జోష్ పెరగడం తెలంగాణలో కూడా పార్టీకి మళ్లీ పూర్వపు వైభవాన్ని తీసుకురావాలని తహ తహలాడు తున్నారని తెలుగుదేశం పార్టీ ఇటీవల చేపట్టిన సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్రంలో లక్షా 77వేల స్వచ్ఛందంగా సభ్యత్వం చేసుకోవడం నిదర్శనం అని అన్నారువైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసం జరిగిందని,వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోయి గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం కొరకు చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని యావత్ దేశం అభినందిస్తున్నదని దేశంలోనే ఒక విజన్ ఉన్న మహనేత నారా చంద్రబాబు నాయుడు ఆయన నాయకత్వం పట్ల తెలంగాణలో కూడా అన్ని వర్గాల ప్రజలు విశ్వాసంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు,. .టీడీపీ తెలుగు ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, ప్రపంచంలో తెలుగు ప్రజలు నంబర్ 1గా ఉండాలనేదే చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలుగు జాతి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని దృష్టిలో రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని బండి పుల్లయ్య అన్నారు కేసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యశబోయిన ఐలయ్య, ఇస్లావత్ శశి, అనిల్, భూక్యా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## చేతన ఫౌండేషన్,మిత్ర ఫౌండేషన్ కుట్టుమిషన్ పంపిణీ

*బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 2.*



చేతన ఫౌండేషన్,మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్తక భవనం ప్రాంగణంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ ద్వారా మహిళ స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ల తుమ్మల యుగంధర్, వెనిగళ్ళ రవికుమార్, కురివెళ్ల ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్ మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకొని దీనితో వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి, ఫౌండేషన్ సభ్యులు వెనిగళ్ళ అనిల్ కుమార్, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, దొడ్డ సీతారామయ్య, పసుమర్తి రంగారావు, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, ప్రశాంత్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి గుండుసున్నా

### - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి గుండుసున్నా మిగిల్చిందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. జాతీయపార్టీలు తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైందన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో 8మంది ఎంపీలను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ఆ 16మంది కలిసి కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది అక్షరాలా గుండుసున్నా అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఈరోజు ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండోఏడాది తెలంగాణకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీ కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలాలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు.

## నేడే జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 2.*

మండలంలో గత 10 సంవత్సరాల నుంచి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నేడు ప్రారంభం కానుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ అధికారులు, తాజా,మాజీ ప్రజాప్రతినిధులు,ఫ్రంట్ లైన్ వారియర్స్, జర్నలిస్టులు క్రికెట్ టోర్నమెంటుకు హాజరు అవతారని జర్నలిస్ట్ మిత్రులు తెలిపారు. గోపాలరావుపేట గ్రామశివారులో గల ప్రాంతంలో పూర్తిస్థాయిలో పిచ్ ను అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే క్రీడలకు ప్రతి ఒక్కరూ తమ ఐడి కార్డు చూపించాలని తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మ్యాచ్ లు ప్రారంభమవుతాయని తెలిపారు. జర్నలిస్టులు బిల్లా నాగేందర్,సనప భరత్,,బూర శంకర్, కిసరి సుధాకర్ రెడ్డి,కట్టా శ్రీనివాస్,మహేష్ రెడ్డి సంతోష్, నాగేష్, కోటి, దిలీప్, బిటిపిఎస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు తోలేం పరమయ్య మృతి

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 2.*

మండల పరిధిలోని అమరారం గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు తోలేం పరమయ్య అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం,పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, పరమయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జానంపేట గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన ఓ వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన వధువు వరుడు లక్ష్మి ప్రసన్న సందీప్‌లను ఆశీర్వదించారు. మండల అధ్యక్షులు రామనాథం,నాయకులు కొరసా ఆనంద్,లక్ష్మణ్, మాజీ ఎంపిటీసీ హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) రమేష్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయూనియన్ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు మాట్లాడుతూ.. ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికైన స్ఫూర్తితో సింగరేణి యాజమాన్యం నుంచి ఏరియా కార్మికవర్గానికి మరిన్ని సంక్షేమ ఫలాలు అదేవిధంగా సేవలు అందేలా పనిచేయాలని కోరారు. ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు ఎస్.గట్టయ్యయాదవ్, అబ్దుల్ రవూఫ్, షాబుద్దీన్, బానోత్ కృష్ణ, బుర్రా వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రామారావు, అశోక్, అజిత్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఉత్సాహంగా ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ

### - ఫ్రెండ్లీ కప్‌ను కైవసం చేసుకున్న పోలీస్ జట్టు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో మణుగూరు ప్రెస్ అండ్ ఫ్రంట్‌లైన్ ఆఫీసర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్- 2025 ఆదివారం నిర్వహించారు. అత్యంత ఉత్సాహంగాఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్-2025 జరగ్గా మణుగూరు పోలీస్‌శాఖ జట్టుకు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, ఏరియా సింగరేణి జట్టుకు ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, ప్రభుత్వ అధికారుల జట్టుకు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ప్రెస్‌క్లబ్ జట్టుకు అధ్యక్షులు పి.వెంకటలు నాయకత్వం వహించారు. సింగరేణి-ప్రెస్‌క్లబ్ మొదటిమ్యాచ్‌లో సింగరేణి జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్ పోలీస్-ప్రభుత్వ అధికారుల మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది. తర్వాత పోలీస్-సింగరేణి జట్టు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టరన శేషగిరిరావు, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాషా, ఎస్సైలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

### - మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి
### - మంచి స్నేహసంబంధాలు
### - మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మీపతిగౌడ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 02 :*

క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని, నిత్యం పనిఒత్తిడితో ఉండేవారు కొంత ఆహ్లాదకరం గడపవచ్చునని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన మణుగూరు ప్రెస్ అండ్ ఫ్రంట్‌లైన్ ఆఫీసర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్-2025 విజేతలకు




బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రికెట్ మ్యాచ్ ఆడటం ద్వారా ప్రతిఒక్కరికి ఆటవిడుపుతో పాటు మంచి క్రీడాస్ఫూర్తి వస్తుందన్నారు. ఫిట్‌నెస్‌పై కాన్ఫిడెన్సు కలుగుతుందన్నారు. అనంతరం మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం పోలీస్, ప్రెస్, నిత్యం పనిఒత్తిడిలో ఉండే ప్రభుత్వ, సింగరేణి అధికారుల మధ్య మంచి సత్సంబంధాలు ఉండేందుకు ఫ్రెండీ క్రికెట్ టోర్నమెంటు దోహదపడుతుందన్నారు. ఇలాంటి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు అప్పుడప్పుడు నిర్వహించుకోవాలన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టరన శేషగిరిరావు, సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాషా, ఎస్సైలు, ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం శ్రీముత్యాలమ్మ తల్లి

**-నేటి నుంచి దుమ్ముగూడెం గ్రామంలో శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రారంభం**

**-జాతరను ప్రారంభించనున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**-9 రోజుల పాటు జరిగే జాతరకు భారీగా దుమ్ముగూడెం తరలి రానున్న భక్తజనం**

**-అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





అమ్మవారిపై భక్తులకు ప్రగాఢ నమ్మకం, కోరిన కోరికలు తీర్చే తల్లిగా భక్తుల కొంగుబంగారంగా దుమ్ముగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర సోమవారం నుంచి ప్రారంభం అవుతుంది. అమ్మవారి జాతరను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు లాంఛనంగా ప్రారంభించనుననఆనరు. ప్రతి రెండేళ్ళకు ఒకసారి వచ్చే అమ్మవారి జాతరకు 9 రోజుల పాటు ఎంతో వైభవంగా భక్తుల సహకారంతో ఆలయ కమిటీ నిర్వహించనుంది. ప్రతి రోజు అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో డప్పువాయిద్యాలు, మేళతాళాలు, మంగళహారతుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర కొరకు దేవాలయంతో పాటు దేవాలయ పరిసర ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఆలయానికి నూతన రంగులను అద్ది భారీ లైటింగ్ సెట్టింగ్‌తో చలువ పందిళ్ళను నిర్మించి విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా ఉండేలా ముస్తాబుచేశారు. అలాగే జాతరకు ఉభయ రాష్ట్రాల భక్తులే కాకుండా సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒడిస్సా, కర్ణాటక, తమిళనాడు, తదితర రాష్ట్రాల నుంచి అమ్మవారి భక్తులు భారీగా దుమ్ముగూడెం తరలి రానున్నారు.

**-అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు :** అమ్మవారి 23వ జాతరకు భారీగా భక్తులు దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ దేవాలయానికి తరలి రానున్న తరుణంలో ఆలయ కమిటీ భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ప్రత్యేక క్యూలైన్‌లను నిర్మించి దర్శనం త్వరిత గతిన జరిగేలా ఏర్పాట్లు చేశారు. అలాగే దేవాలయం వద్ద త్రాగునీరు సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు.

**-9 రోజుల పాటు నిత్యాన్నదానం :** జాతర 9 రోజులు ఆలయ ప్రాంగణంలో జరిగే నిత్యాన్నదానం హైలెట్‌గా నిలుస్తుంది. ఎంతమంది భక్తులు దేవాలయానికి, అమ్మవారి దర్శనానికి తరలి వచ్చిన వారందరికి భక్తులు ఇచ్చిన విరాళాలతో అన్నదాన సౌకర్యాన్ని ఆలయ కమిటీ కల్పించింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దేవాలయ పరిసర ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు.

**-అమ్మవారి గరగల ఊరేగింపుకు తరలి రానున్న భక్తులు :** జాతర జరిగే 9 రోజుల్లో మూడు పర్యాయాలు అమ్మవారి ప్రతి రూపాలైన గరగలను మగవారు ఆడవేషం వేసుకుని అమ్మవారి గరగలను తలపై పెట్టుకుని మేళతాళాలు, డప్పువాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, బాణసంచాల నడుమ దేవాలయం నుంచి గ్రామాల్లోని పురవీధుల్లోకి ఊరేగింపుగా వెళ్ళడం



జరుగుతుంది. జాతరలో 3,6,9, రోజుల్లో ఈ ఊరేగింపును నిర్వహిస్తుంటారు. ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి గరగల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తుంటారు.

**-గ్రామంలో తిరగనున్న జోగిబుట్టలు, కూటిఘటాలు :** అమ్మవారి జాతర సమయంలో ప్రతి రోజు అమ్మవారి దేవాలయం నుంచి గ్రామంలోకి ప్రతి జోగిబుట్టలు, కూటిఘటాలు, డప్పు వాయిద్యాల నడుమ తిరుగుతూ ప్రతి ఇంటిలో తాము వండిన అన్నాన్ని మొదటి ముద్దగా అమ్మవారి కూటిఘటాలకు జోగిబుట్టల్లోని బియ్యాన్ని వేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ గ్రామంలో జోగిబుట్టలు, కూటిఘటాలు జాతర సమయంలో తిరగనున్నాయి.

**-ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు :** జాతర సమయంలో ప్రతి రోజు రాత్రి 8 గంటల నుంచి ఉభయ రాష్ట్రాల్లో పేరు గాంచిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయం ముందు ఉన్న శ్రీముత్యాలమ్మ కళావేదికపై ఈ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రసిద్ధి గాంచిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుండడంతో వాటిని తిలకించేందుకు కూడా వేలాది మంది కళాకారులు, భక్తులు దుమ్ముగూడెం గ్రామానికి తరలి వస్తుంటారు. వారందరూ సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీలుగా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

**-చివరి ఊరేగింపు హైలెట్స్ :** శ్రీఅమ్మవారి జాతర జరిగే 9 రోజుల్లో 9వ రోజు జరిగే చివరి ఊరేగింపు జాతరకు హైలెట్స్‌గా నిలుస్తాయి. చివరి ఊరేగింపును తిలకించేందుకు భారీ స్థాయిలో భక్తులు తరలి రానున్నారు. అమ్మవారి గరగల ఊరేగింపులో విచిత్ర వేషధారణల్లో కాళికామాత సెట్ నృత్యాలు, విచిత్రబొమ్మలు, కొమ్ము డ్యాన్స్‌లు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో భారీ బాణాసంచాల నడుమ ఊరేగింపు జరగనుంది. చివరి రోజు వేలాదిమంది భక్తులు ముత్యాలమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా ఆలయ కమిటీతో పాటు గ్రామపంచాయతీ, మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, విద్యుత్ అధికారులు,



ఫైర్ శాఖ సిబ్బంది, ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టనున్నాయి. అమ్మవారి 23వ జాతరకు దుమ్ముగూడెం ముస్తాబైంది. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావాలని జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## భద్రాద్రి రాములోరి నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం లో ఆదివారం నిత్యన్న దానానికి విరాళం అందించారు. విశాఖ పట్నం వాస్తవ్యులు శ్రీ పోరం రామారావు పట్నాయక్, సరోజినీ దంపతులు స్వామివారి అన్నదాన నిమిత్తం రెండు లక్షలు విరాళంగా ఈవో రమాదేవికి అందించారు. వీరికి వేద పండితులు వేదాశీర్వచనము నిర్వహించి మూలవిరాట్ లను దర్శింపజేసి గోత్రనామాలతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది శేష వస్త్రాలతో వీరిని సత్కరించి ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో గిరిజనుడి హత్య

**చర్ల ,ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త :** మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గడ్చిరోలి జిల్లాలోని భామ్రగఢ్ తహసీల్ పరిధిలోని కియర్ గ్రామానికి చెందిన సుఖరామ్ ఆదివారం తెల్లవారి పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో హత్యచేసారు.హత్య సంఘటన ప్రదేశంలో కరపత్రాన్ని విడుదల చేసారు.పెన్గొండ తదితర ప్రాంతాలలో పోలీసు శిబిరాల ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తున్నాడని ఆరోపించారు.ఐఈడి ని నిర్వీర్యం చేసిన బిడిఎఫ్ బలగాలుఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఊసురు ఆవుపల్లి ప్రధాన రహదారిలో ధన్ మండి సమీపంలో మావోయిస్టులు అమర్చిన సుమారు 25 కిలోల శక్తివంతమైన ఐఈడిని సిఆర్ ఊసురు పోలీసులు 196 బిడిఎఫ్ బలగాలు గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

# త్వరలో న్యాయవాద రక్షణ చట్టం

**అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం**

**కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



త్వరలో న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ , చైర్మన్ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రాతికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని పేర్కొన్నారు,. ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని , అన్నారు .ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెనిఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తా మన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరిం చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుస లో ఉంటుందన్నారు. ఈ ప్రాతికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కందె వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోన్వాన్ వెంకేయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### నెక్కొండలో పలు ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*ఫిబ్రవరి 2, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతి గృహం, పోస్ట్ మాట్రిక్ బాలికల వసతి గృహం, పెద్ద కొర్పోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) లను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, స్థానిక తహశీల్దార్ రాజ్



కుమార్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లలో సరకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని, భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ,కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్6 పరిశీలించారు.



వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోస్ట్ మెట్రిక్ ఎస్సి బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. వసతి .గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల, విద్యా పరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు, పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసం కుట్రలు చేస్తున్న బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్

*పరకాల ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త )*

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్క



రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తమ ఉనికిని కోల్పోయిందని, ఉనికిని కాపాడుకోవటం కోసం బీఆర్ఎస్ తమ సోషల్ మీడియాతో పాటు పెయిడ్ మీడియాను వాడుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీపై బురద చల్లటం అసత్య ప్రచారాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మరో అడుగు ముందుకేసి మూర్ఖంగా కుటుంబంల ఉన్న కాంగ్రెస్ పార్టీని చీల్చాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతిని, అల్లకొల్లాలను సృష్టించాలన్న ఉద్దేశంతో పలువురు ఎమ్మెల్యేల పేర్లతో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకులుగా ముద్ర వేసి లబ్ధి పొందేందుకు, అసత్య ప్రచారం నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది బీఆర్ఎస్ దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు.

# బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దాం

**-- బాల వికాస సేవలు అభినందనీయం**

**-- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాల వికాస పిల్లలకు తినిపించారు. బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కో ఆర్డినేటర్లు, సభ్యులు, కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, దీక్షిత్ గౌడ్, నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి రెడ్డి, ఎండి. రషీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాల వికాస కో ఆర్డినేటర్లు సుజాత, అమూల్య, బాలవికాస సభ్యులు, వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు.

# తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన రిటైర్డ్ ఎంప్లాయిస్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ను జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ చైర్మన్ పదవిని విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రిటైర్డ్ ఎంప్లాయిస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ శ్రీధర్ రావు, మోహన్ రావు, విఠల్ రావు, సుధాకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కూలీల బకాయి డబ్బులు చెల్లించాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

మండలంలోని ఉపాధి కూలీల కు సంబంధించిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు డిమాండ్ చేశారు. ఆదివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో రాపోలు సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జయరాజు పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా




2024వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలి పనులు చేసినా ఇప్పటివరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనియెడల సంబంధిత ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనికి ముడి పెట్టకుండా నిరుపేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాపోలు యాకమ్మ భూలక్ష్మి ఆలకుంట్ల సమ్మక్క ముద్దంగుల సరిత రాపోలు స్వరూప సావిత్ర సమ్మక్క ముద్దంగుల శారద సంపత్ సరిత రాజు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*కేసముద్రం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్



కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు విజ్ఞప్తి చేశారు. కేసముద్రం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు గారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద విక్రమ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పోలేపాక శంకర్ మాదిగ లతోపాటు బిర్రు యుగంధర్, పందుల సంజీవ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వల్లందాస్ రవి, వల్లందాస్ శ్రీనాథ్, కట్ట మల్లు, మహేష్, కరుణాకర్, సారయ్య, వెంకన్న, రవి, నవీన్, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ డా.సత్యశారద

**నెక్కొండ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల కళాశాల, ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఎస్సీ, బాలుర వసతి గృహం, పోస్ట్ మెట్రిక్ బాలికల వసతిగృహం, పెద్దకోర్పోల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లను కలెక్టర్ డా.సత్యశారద, స్థానిక తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి ఆకస్మికత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో రిజిస్టర్లు, వంట గదిని, డైనింగ్ హాల్‌ను స్టోర్ రూమ్‌లలో, సరుకులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూను కచ్చితంగా అమలు చేయాలని భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, కేర్‌టేకర్‌లు భోజనం వండే సమయాలలో విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్‌లలో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోస్ట్ మెట్రిక్ ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలను కలెక్టర్ స్వయంగా తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు. ఏ సమస్య ఉన్నను నిర్ణయించన ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయాల, విద్యాపరంగా కూడా సూచనలు చేయవచ్చని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ వమేందర్, గీర్దావరి, నరేందర్, ప్రిన్సిపాల్ మమత, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలు దృష్ట్యా నేటి ప్రజావాణి రద్దు..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3న నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు రద్దు చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

యాసంగి అయిపోయే రైతు భరోసా రాదాయే...

జనవరి 26 సెలవుదినం 27 రాత్రి ఒంటిగంటకు రాష్ట్రంలోని 70 లక్షల రైతులకు ప్రతి ఎకరానికి రైతు భరోసా ఆరువేల రూపాయలు ఇస్తామని అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రం తో పాటు జిల్లా రైతులు కూడా ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఆ రోజు నుండి ప్రతి రోజు తమ ఖాతాల్లో డబ్బులు ఎప్పుడు జమవుతాయో అని ఎదురుచూస్తూ కాలం వెలదీస్తున్నారు..

### ఆకాశాన్నంటిన

# ఎరువుల ధరలు, కూలీ రేట్లు

మొదటిపేజీ తరువాయి

జనవరి 26 నాటికి చాలామంది రైతులు వరి నాట్లతోపాటు ఇతర పంటలు కూడా వేయడానికి సిద్ధపడ్డారు. ఈసారైనా ప్రభుత్వం రైతు పెట్టుబడి సాయం చేస్తే యాసంగి వరి నాట్ల తో పాటు ఇతర పంటలు వేసుకుందామని ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండి చేయి చూపించడంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. అటు చూస్తే ఆకాశాన్నింటిన ఎరువుల ధరలు, ఇటు చూస్తే పెరిగిన కూలీ రేట్ల తో పాటు దున్నడానికి ఎకరానికి ట్రాక్టర్ కిరాయి ఎకరానికి దాదాపు 8 వేల రూపాయలు పెరగడంతో జిల్లాలో రైతులు పంట వేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

వరంగల్ జిల్లాలో 1,54, 405 మంది రైతులు ఎదురుచూపు

వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,54 వేలకు పైగా ఉన్న రైతులు గత వారం రోజులుగా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వం జనవరి 26న అందరికీ వేస్తామని చెప్పి ఆ తర్వాత మండలానికి ఒక గ్రామం లో మాత్రమే వేస్తామని మిగతాది మార్చ్ 31 వరకు విడుదలవారీగా వేస్తామని చెప్పడంతో మండలాల వారీగా జాబితా ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించకపోవడంతో రైతులు పరేషాన్ అవుతున్నారు. అటు బ్యాంకు అధికారులు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు కూడా సరైన సమాచారం రైతులకు ఇవ్వలేకపోతున్నారు. రైతులు తమ వ్యవసాయ పనులు మానుకొని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రైతులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక అటో బ్యాంకు అధికారులు ఇటు వ్యవసాయ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు..

# ప్రతీ హిందువు హిందూ ధర్మపరిరక్షణకోసం కృషిచేయాలి

### భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరామకృష్ణ

**జనగామ టౌన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

ప్రతీహిందూ ధర్మపరిరక్షణకోసం కృషిచేయాలని అలాగే విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్, దుర్గావాహిని, మాతృమండలిలో చేరాలని భజరంగ్‌దళ్ రాష్ట్రకన్వీనర్ శివరామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో విశ్వహిందూపరిషత్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వినర్ శివరామకృష్ణ, వరంగల్ విభాగ్ మంత్రి నందాల చందర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతీహిందువు తమ బాధ్యతగా హిందూధర్మ పరిరక్షణ కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. అందుకోసం విశ్వహిందూ పరిషత్, భజరంగ్, గోరక్షాదళ్, దేవాలయ పరిరక్షణ, మాతృశక్తి, దుర్గా వాహిని, సంస్కృతి శిక్షణా, ధర్మ ప్రచారంవంటి విభాగాలలో బాధ్యతలను స్వీకరించాలన్నారు. చందర్‌బాబు మాట్లాడుతూ నూతనంగా నియామకమైన కార్యవర్గానికి మార్గనిర్దేశనం చేశారు. వివిధ విభాగాల వారిగా బాధ్యతలను ప్రకటించారు. పరిషత్‌లో పనిచేయాలనుకునే వారు జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవని సంప్రదించాలని తెలిపారు. ఈసందర్భంగా 51మందితో తొలివిడత నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లాలో ఇంతటి భారీ కార్యవర్గ నిర్మాణంలో మోహనకృష్ణ భార్గవ కృషిని అభినందించారు. జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ మాట్లాడుతూ సభ్యులందరూ తమశక్తికి మంచి సంస్థ విస్తరణ కార్యాచరణలో పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రముఖులతో పాటుగా జిల్లా అధ్యక్షులు రవీందర్, ప్రభారి శ్రీరాం ఉదయ్, కార్యదర్శి మోహనకృష్ణ నూతన కార్యవర్గ సభ్యులకు కాషాయ కండువా కప్పి విశ్వహిందూ పరిషత్‌లోకి సాదరంగా స్వాగతం పలికారు. జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో ప్రాంగణమంతా మారుమ్రోగింది. త్వరలో మోహనకృష్ణ నిర్వహణలో జిల్లావ్యాప్తంగా మండలాలు గ్రామాల వారీగా పర్యటన, నూతన కమిటీలు బాధ్యతల నియామకం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీలో కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, యెలసాని కృష్ణమూర్తి, శివకుమార్, అంబటి బాలరాజు, గుర్రం సదన్‌రావ్, దేశురాథోడ్, శివనాథ్‌గౌడ్, రాంబాబు, బండమల్లేషం, బుస్సా కేదారి, వరలక్ష్మి, అలివేలు, శ్రీవాణి, ఇందిరా, స్వరూప, మోనిక, లక్ష్మి పాల్గొనగా 51మంది ప్రముఖులతో జిల్లా నూతన తొలి విడత కార్యవర్గాన్ని నియమించారు.




# బీజేపీ బడ్జెట్... స్వార్ధ బడ్జెట్...

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 62 పేజీల బడ్జెట్ ప్రసంగ పాఠంలో, 77 నిమిషాల ప్రసంగంలో తెలంగాణ పదం లేకపోవడం తెలంగాణ పట్ల బీజేపీ సర్కార్ ప్రదర్శిస్తున్న వివక్షతకు అద్దం పడుతుందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణకు ఏ ఒక్క ప్రాజెక్టును, ప్రత్యేక ప్రయోజనాలను మంజూరు చేయకుండా తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని ఊరురా ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను, ఇద్దరు కేంద్ర మంత్రులను గెలిపిస్తే...తెలంగాణకు కేంద్రం గుండు సున్నా ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి ఒక రూపాయి వెళితే.. 42 పైసలే తెలంగాణకు తిరిగి వస్తున్నాయని..అలాంటప్పుడు తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఎందుకు కేటాయించరని కేంద్రాన్ని సీతక్క ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష బీఆర్ఎస్ ...తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడానికే పరిమితం అవుతుందని సీతక్క పేర్కొన్నారు. అయితే గతంలో తప్పుడు నివేదికలతో కేంద్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం తప్పుదొవ పట్టించమే నిధులు రాకపోవడానికి కారణమని సీతక్క తెలిపారు. గొప్పలకు పోయి, ధనిక రాష్ట్రమని భ్రమలు కల్పించడం వల్లే రావాల్సిన నిధులు తెలంగాణకు రావడం లేదన్నారు. బీజేపీ పాపంలో బీఆర్ఎస్ పాత్ర ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1059 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కాకున్నా..మిషన్ భగీరథ వంద శాతం పూర్తయినట్లు తప్పుడు నివేదికలు కేంద్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్పించడం వల్ల..గ్రామీణ తాగు నీటి ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు తెచ్చుకునే అవకాశాన్ని రాష్ట్రం కొల్పోయిందన్నారు. తెలంగాణలో వెనకబడిన ప్రాంతాలు లేవని కేంద్రానికి బీఆర్ఎస్ గతంలో నివేదించిందని...దీంతో ఏపీ వెనకబడిన ప్రాంతాలకు అభివృద్ధి నిధులు మంజురు చేసిన కేంద్రం..తెలంగాణకు మాత్రం నయా పైసా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ వాస్తవాలు దాచిన ఫలితమే నేడు తెలంగాణకు శాపంగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ




ప్రతిపాదనలను పక్కకు పెట్టడానికి బీఆర్ఎస్ తీరే కారణమన్నారు సీతక్క.

అయితే తెలంగాణకే కాదు..యావత్ దేశ ప్రజలను కేంద్ర బడ్జెట్ నిరాశపరిచిందన్నారు మంత్రి సీతక్క. పంట పెట్టుబడి సహాయం కోసం కిసాన్ సమ్మాన్ యోజన మొత్తాన్ని పెంచుతామని క్యాబినెట్లో నిర్ణయించినా..బడ్జెట్ లో మాత్రం పెంపు ప్రతిపాదన లేదని గుర్తు చేసారు.

కేంద్ర మంత్రులు, ప్రధాని వద్దకు ఎన్ని సార్లు వెళ్ళినా చివరకు మొండి చేయి చూపారని కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రంకి వెళ్తున్న పన్నులను దృష్టిలో పెట్టుకొని నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంటే బీజేపీ కి పిచ్చి విద్వేషమని అన్నారు. కాంగ్రెస్ ఉన్న నిధులతో అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. బీజేపీ వాళ్ళు కేవలం అయోధ్య నుంచి అక్షింతలు తెచ్చి పంచడం తప్ప అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని అన్నారు. విభజన చట్టంలోని హామీలు మూడు సార్లు అధికారంలోకి వచ్చిన ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నది తెలిపారు. అక్షింతలకు ఓట్లు వేద్దామా.. అభివృద్ధికి ఓటు వేద్దామ ప్రజలు ఆలోచించాలనీ అన్నారు. బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా చిత్తశుద్ధితో బడ్జెట్ సవరించుకొని తెలంగాణకు నిధులు కేటాయించాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.